
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 5 డిసెంబరు 2025



గరిష్ఠం 27.0
కనిష్ఠం 16.0

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	579.20 (280.6992)	16,797	16,797
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.36)	252.19	746.53
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0354)	3,500	400

చికెన్ ధరలు: లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.250

ఢీ అంటే ఢీ



- కాంగ్రెస్‌తో సై అంటున్న బీఆర్‌ఎస్
- పంచాయతీ సమరంలో పోటాపోటీ
- సర్పంచ్ బరిలో స్వల్ప స్థానాల్లోనే బీజేపీ పోటీ
- పార్టీ శాఖలున్న చోటే వామపక్ష అభ్యర్థులు
- కాంగ్రెస్‌లో తిరుగుబాటు బెడద

నల్లగొండ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): జిల్లాలో పంచాయతీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఢీ అంటే ఢీ అంటూ తలపడుతున్నాయి. కాంగ్రెస్ అధికారికంగా మద్దతిచ్చిన అభ్యర్థులకు కొన్ని చోట్ల తిరుగుబాటు అభ్యర్థుల బెడద కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచినప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చేటప్పటికీ బీజేపీ ప్రభావం నామమాత్రంగా మారడంతో ఆ పార్టీ మద్దతుదారులు స్వల్ప సంఖ్యలో పోటీలో నిలిచారు. జిల్లాలో అత్యంత ప్రభావం చూపే కమ్యూనిస్టు పార్టీల నాయకులు సైతం స్థానిక బరిలో వెనకబడ్డారు. పార్టీ శాఖలు, ఓట్ బ్యాంక్ ఉన్నచోట్లనే అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి పోటీచేస్తుంటే, మరికొన్ని చోట్ల బీఆర్‌ఎస్, బీజేపీ కలిసి పోటీచేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అవగాహనతో బరిలో నిలిచారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పోటాపోటీ

జిల్లాలో మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే 600 గ్రామపంచాయతీల్లో 21 పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 579 గ్రామపంచాయతీల్లో ఎన్నికల సమరానికి తెరలేచింది. అన్ని సర్పంచ్ స్థానాల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు, బీఆర్‌ఎస్ మద్దతుదారులు సై అంటే సై అనే రీతిలో పోటీపడుతున్నారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి మద్దతు దొరక్కపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన పలువురికి బీఆర్‌ఎస్ మద్దతు ప్రకటించడంతో ఆ గ్రామాల్లో రసవత్తర పోరుకు తెరలేచింది. నల్లగొండ నియోజకవర్గంలో నాలుగుచోట్ల బీజేపీ సర్పంచ్ అభ్యర్థులకు బీఆర్‌ఎస్ మద్దతు ఇవ్వగా, మిగిలిన చోట్ల బీఆర్‌ఎస్‌కు బీజేపీతో అవగాహన కుదుర్చుకుంది. నకిరేకల్ నియోజకవర్గంలో 22 గ్రామాల్లో కాంగ్రెస్ నుంచే ఇద్దరేసి అభ్యర్థులు బరిలో ఉండగా, దాదాపు పది గ్రామాల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేస్తున్న ఒక అభ్యర్థికి బీఆర్‌ఎస్

- మిగతా 8వ పేజీలో...

ఆసక్తికర పోరుకు సిద్ధమైన పంచాయతీలు

మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో ఆసక్తికర పోరుకు తెరలేచింది. ఎన్నికలు జరిగే 579 పంచాయతీల్లో సీపీఐ, సీపీఎంకు మద్దతుగా నిలిచిన సీట్లలో మినహా మిగిలిన అన్నిచోట్లా కాంగ్రెస్ పోటీలో ఉంది. బీఆర్‌ఎస్ సైతం స్వల్ప స్థానాల్లో బీజేపీతో మరికొన్నిచోట్ల కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, మిగిలిన అన్నిచోట్లా అభ్యర్థులను నిలబెట్టి ఢీకొడుతోంది. బీజేపీ నుంచి నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో 40 చోట్ల సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో మరో 40చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 579 పంచాయతీలకు సీపీఎం 40చోట్ల, సీపీఐ 15 చోట్ల సర్పంచ్ అభ్యర్థులను బరిలో నిలిపాయి. ధర్మసమాజ్‌పార్టీ నాయకులు పదిచోట్ల సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడుతుండగా, బీజేపీ నాయకులు స్వగ్రామాల్లో, క్యాడర్ ఉన్నచోట్ల బరిలో దిగారు. పార్టీ క్యాడర్, శాఖలున్న చోట్ల వామపక్షాలు అభ్యర్థులను నిలబెట్టాయి. చండూరు మండలం ఇడికూడ సర్పంచ్‌గా దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కోడలు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవడంతో ఆ గ్రామంలో పోటీ ఆసక్తికరంగా మారింది.

మూడో విడత రెండో రోజు నామినేషన్లు ఇలా..

పంచాయతీ ఎన్నికలు మూడో విడత దేవరకొండ డివిజన్‌లో రెండో రోజు గురువారం నామినేషన్ల పర్వం కొనసాగింది. డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డుమెంబర్ స్థానాలకు 397 మంది సర్పంచ్ స్థానాలకు, 739 మంది వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రతీ రూపాయి
లెక్క చెప్పాల్సిందే

- నామినేషన్ నుంచి ఎన్నికలు ముగిసే వరకు
- నూతన బ్యాంకు ఖాతా ద్వారానే చెల్లింపులు
- 45 రోజుల్లో లెక్క చూపకుంటే పదవి గోవిందా
- మూడేళ్లు అనర్హత వేటు



మోత్కూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓడినా, గెలిచినా ప్రచారం కోసం పెట్టిన ప్రతీ రూపాయి ఖర్చు లెక్క ఎన్నికల కమిషన్‌కు చెప్పాలి. ఏ విడత జరిగే ఎన్నిక అయినా నామినేషన్ వేసిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకు (15 రోజులు) సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన ప్రతీ అభ్యర్థి ఎన్నికల కోసం నిర్వహించిన లావాదేవీలు నమోదు చేయాల్సిందే. అందుకు ప్రతీ అభ్యర్థి బ్యాంకులో కొత్తగా ఖాతా తెరిచి, ఆ ఖాతా ద్వారానే ఎన్నికలకు ఖర్చు చేయాలి. పాత ఖాతాను వినియోగించినట్టయితే అందులో నిర్వహించే ఇతర లావాదేవీలకు సైతం వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇది అభ్యర్థులకు తలనొప్పిగా మారుతుంది. అందుకే కొత్త ఖాతాలు తెరవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. నామినేషన్ పత్రంతో పాటు బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతిని కూడా జతపరచడం తప్పనిసరి.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5వేల జనాభాకు మించిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.2.50లక్షలు, వార్డు సభ్యుడు రూ.50వేలు మాత్రమే ఎన్నికల వ్యయం చేయాలి. 5వేల జనాభాలోపు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.1.50లక్షలు, వార్డు సభ్యుడు రూ.30వేల వరకు ఖర్చు చేయవచ్చు. ఖర్చు పరిమితి మించితే వేటు పడుతుంది.

45రోజుల్లో లెక్కలు ఇవ్వాలి

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు మూడు విడతలుగా ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించాలి. ప్రచార ప్రారంభంలో మొదటిసారి, ప్రచారం మధ్య దశలో రెండోసారి, పోలింగ్‌కు ముందు రోజు మూడోసారి లెక్కలు ఇవ్వాలి. ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లో అభ్యర్థులు వారి ఖర్చు లెక్కలు ఎన్నికల అధికారులకు తగిన బిల్లులతో సమర్పించాలి. ఎన్నికల ఖర్చులు నామినేషన్ పత్రంలో సూచించిన బ్యాంకు ఖాతా ద్వారానే నిర్వహించాలి. ఓడినా, గెలిచినా ఖర్చు లెక్కలు ఇవ్వాల్సిందే. గెలిచిన అభ్యర్థులు ఖర్చు లెక్కలు ఇవ్వకుంటే పదవి పోతుంది. ఓడిన అభ్యర్థులు ఇవ్వకుంటే మూడేళ్ల వరకు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు పడుతుంది.

వ్యయ పరిశీలకుల నియామకం

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను పరిశీలించడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక వ్యయపరిశీలకుడిని అధికారులు నియమించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వినియోగించే పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, ప్రింట్, డిజిటల్ మీడియా ప్రకటనలు, వాహనం అద్దె, డ్రైవర్ వేతనం, ఇంధనం, మైకులు, సౌండ్ సిస్టమ్, టెంట్లు, కుర్చీలు, భోజనం, లాడ్జింగ్, బోర్డింగ్, కార్యకర్తలకు ఇచ్చే ఖర్చులు, జెండాలు, టీ, టిఫిన్, కాఫీలు, క్యాప్‌లు, టీ-షర్టులు, బ్యాడ్జీలు, ప్రచార వాహనాల అలంకరణ ఖర్చుల లెక్కలు చూపాలి. వాటి ధరలు ఎన్నికల అధికారులు నిర్ణయించిన మేరకే ఉండాలి.

ఏకగ్రీవ పంచాయతీల్లోనూ
ఎన్నికల నియమావళి అమలు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాణికుముదిని

నల్లగొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్లు, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులతో హైదరాబాద్ నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్టేజ్ -2 జోనల్ అధికారులకు శిక్షణ, సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా అయినా ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉంటుందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్లపై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాల్లో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కొర్రా లక్ష్మి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఏఎస్పీ రమేష్, పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నల్లగొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాత్రి వరకు సాగిన నామినేషన్ల ప్రక్రియ



గుమ్మడవెల్లి నామినేషన్ కేంద్రంలో సూచనలు ఇస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

దేవరకొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో ఈ నెల 17న జరగనున్న సర్పంచ్ మూడో విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు గురువారం కొనసాగింది. డివిజన్‌లో 9 మండలాల్లోని 70 క్లస్టర్లలోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు మెంబర్‌లకు నామినేషన్‌ల ప్రక్రియ రాత్రి వరకు సాగింది. రెండో రోజు మొత్తం 397 మంది సర్పంచ్ స్థానాలకు, 739 మంది వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు. కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. కాగా, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామపంచాయతీలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

నామినేషన్లు పారదర్శకంగా స్వీకరించాలి

కొండమల్లేపల్లి: నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండలంలోని గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తున్నారని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో సందేహాలు వస్తే ఆర్డీవో లేదా ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు ఉన్నారు.

సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

నల్లగొండ రూరల్: గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో వెంకయ్య, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా మేనేజర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసమే ప్రభుత్వం

- 6న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దేవరకొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రజల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దేవరకొండలో ఈనెల 6న నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఏర్పాట్లను గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. హెలీప్యాడ్ నిర్మాణంతోపాటు సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 40వేల మందికిపైగా ప్రజలు సీఎం సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. దేవరకొండ వెనుకబాటుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తనతోపాటు ఎమ్మెల్యే బాలునాయక్ కృషి చేస్తున్నారన్నారు. చందంపేట మండలం కంభాలపల్లి వంటి గ్రామీణ ప్రాంతాలకు డబుల్‌రోడ్డు వేసి అభివృద్ధి చేస్తానన్నారు. రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసే గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పనులు తిరిగి ప్రారంభించి పూర్తిచేసి దేవరకొండ ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. నక్కలగండి, డిండి ప్రాజెక్టులు పూర్తిచేసి కృష్ణానీటిని నింపుతామని, భూగర్భజలాలు పెంచుతామన్నారు. ఈ ప్రాంతాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కోరుతానన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, ఈనెల 6న నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, జాల నర్సింహారెడ్డి, ఏవిరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, యూనుస్, తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

(ఆంధ్రజ్యోతి, చింతపల్లి): చింతపల్లి సాయిబాబా ఆలయ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ వెళ్తూ చింతపల్లిలో ఆయన కొద్దిసేపు ఆగారు. ఆయనకు ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. సాయినాథుడికి ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఆలయంలో గోశాల ఏర్పాటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడి తగిన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, వూరె కృష్ణయ్య, కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, ముచ్చర్ల యాదగిరి, వందనపు ఆంజనేయులు, తడకమల్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నల్లగొండకు జీవితం అంకితం

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ రూరల్): తన జీవితం నల్లగొండ నియోజకవర్గానికే అంకితమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మండలంలోని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా అవకాశం కల్పించారని, వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతాయని, తానూ ప్రత్యేక నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన రసూల్‌పురం, ఖుదావాన్‌పురం సర్పంచ్‌లను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మనిమద్ది సుమన్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవుళ్లపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



బీజేపీ నేతలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా అడ్డుకుంటున్న టూటౌన్ ఎస్ఐ సైదులు

రామగిరి, డిసెంబరు 4,(ఆంధ్రజ్యోతి): హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ దేవుళ్లను అవమానిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక వర్గానికి మేలు చేసేందుకు హిందూ దేవాలయాల వద్దకు వచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్, పట్టణ అధ్యక్షుడు గడ్డం మహేష్, మాజీ కౌన్సిలర్ కంకణాల నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బిపంగి జగ్జీవన్, కటకం శ్రీధర్, మంగినపల్లి కిషన్, దాసరి కృష్ణ, బిపంగి వినోద్, ఏరుకొండ హరి, చింత శివరామకృష్ణ, నరసింహ, శ్యామ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, దుబ్బాక సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, బీజేపీ కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు వారిని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో మంటలు ఎస్ఐకు అంటుకొని స్వల్పంగా గాయపడ్డారు. ఆయన్ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



ఎంపీడీవో వంశీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కల్పన

మాడ్గులపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): నామినేషన్‌ను తిరస్కరణకు కారణాలను తెలపని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇందుగుల గ్రామానికి చెందిన చింతమల్ల కల్పన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో వంశీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇందుగుల గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశానని, తన నామినేషన్ పరిశీలనలో తిరస్కరణకు గురైందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం తనకు ఓటు హక్కు కల్పించకుండా నామినేషన్‌ను తిరస్కరించారన్నారు. ఇది హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. అధికారులు చొరవ తీసుకొని న్యాయంచేయాలని కోరారు. ఆమె వెంట సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, తదితరులు ఉన్నారు.

వైభవంగా సుదర్శన హోమం



సుదర్శన హోమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. పౌర్ణమి తిథిని పురస్కరించుకుని ప్రతినెలా సుదర్శన హోమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకుడు కారంపూడి వేణాచార్యుల యాజ్ఞీకంలో నిర్వహించిన హోమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పసునూరి దయాకర్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, సామ కొండల్‌రెడ్డి, బండారు రమేష్, ఇడుకుళ్ల బిక్షమయ్య, అమరవాది రాములు పాల్గొన్నారు. మండలంలోని గోపలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం స్వామి మాస కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

సంగ్రామం

మూడు దశాబ్దాలు కాంచనపల్లి కుటుంబ సభ్యులే..
- సర్వారం సర్పంచ్‌లుగా తొలుత తనయుడు, ఆపై తల్లి
- 15 ఏళ్ల చొప్పున ఇద్దరి పాలన

6

ఓటు వేయాలంటే మూడు కిలోమీటర్లు నడక..

6

పల్లెపోరు.. కళతప్పిన పట్టణ వ్యాపారం
- పట్టణాలకు తగ్గిన గ్రామస్థుల రాక
- గిరాకీలు తగ్గి వ్యాపారాలు డీలా
- పట్టణాల్లో వ్యాపారంపై ఎన్నికల ప్రభావం

7

అత్తా కోడళ్ల పోటీ

6

ఓటు వేయాలంటే మూడు కిలోమీటర్లు నడక...

(ఆంధ్రజ్యోతి-మర్రిగూడ): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. ఈ నెల 11న జరిగే పోలింగ్ రోజు ఆవాస గ్రామాల ప్రజలకు ఓటు వేయటానికి తిప్పలు తప్పడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి, సరంపేట, రాంరెడ్డిపల్లి, మర్రిగూడ, కొండూరు, అజిలాపురం, కమ్మగూడెం, గ్రామాల పరిధిలో ఉన్న ఆవాస గ్రామాలైన బట్లపల్లి, చర్లగూడెం, సరంపేట తండా, తానేదారిపల్లి, జంటతండా, బోటిమీదతండా, బుజ్జితండా, భీమ్లాతండా, నర్సింపురం గ్రామాల ప్రజలకు రోడ్డు, బస్సుసౌకర్యం లేవు. దీంతో పంచాయతీ లున్న చోటే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఆవాస గ్రామాల ఓటర్లు అక్కడికి వెళ్లి ఓట్లు వేయాల్సి వస్తోంది. సుమారు రెండున్నర కిలోమీటర్ల నుంచి మూడు కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా వృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి వర్ణనాతీతం. అధికారులు ఆవాసాల గ్రామాల్లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వలస ఓటర్లపై నజర్...

(ఆంధ్రజ్యోతి-రాజాపేట): వివిధ పార్టీల మద్దతుతో రంగంలో నిలిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు ఓట్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. గ్రామాల్లో ఓటుహక్కు ఉండి బతుకుదెరువు కోసం పట్టణాలకు వలసలు వెళ్లిన ఓటర్లపై ప్రత్యేక దృష్టిని సారించారు. పట్టణాల్లో ఏ గల్లీలో ఉన్నా ఆ గల్లీకి వెళ్లి ఓటర్లను కలుసుకుని తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రానుపోను రవాణా సౌకర్యాలను కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నర్సాపురంలో అత్తా కోడళ్ల పోరు


ఎమ్మ శిరీష


ఎమ్మ అయిలమ్మ

(ఆంధ్రజ్యోతి-రాజాపేట): యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ద్విముఖ పోటీ జరుగుతోంది. అది కూడా అత్తాకోడళ్ల మధ్యే. వారిద్దరూ పోటీపడుతోందీ సర్పంచ్ పదవి కోసమే. గ్రామంలో 839 ఓటర్లుండగా సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు రిజర్వు చేశారు. కాగా ముగ్గురు నామినేషన్ దాఖలు చేయగా బుధవారం ఒకరు ఉపసంహరించుకున్నారు. ఎమ్మ అయిలమ్మ, ఎమ్మ శిరీషలు రంగంలో ఉన్నారు. వీరిద్దరూ వరుసకు(అన్నదమ్ముల పిల్లల వరుస) అత్తాకోడళ్లు. ఇద్దరవి పక్కపక్క ఇళ్లు. అయిలమ్మ అత్త కాగా, శిరీష కోడలు. అయిలమ్మ బీఆర్ఎస్ మద్దతుతో, శిరీషతో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నారు. దీంతో పోటీ రసవత్తరంగా మారింది.

మూడు దశాబ్దాలు కాంచనపల్లి కుటుంబ సభ్యులే...

▸ సర్వారం సర్పంచ్‌లుగా తొలుత తనయుడు, ఆపై తల్లి ▸ 15 ఏళ్ల చొప్పున ఇద్దరి పాలన


సర్వారం గ్రామపంచాయతీ మలి సర్పంచ్ కాంచనపల్లి తాయమ్మరాంచందర్‌రావు, కాంచనపల్లి అమృతరావు (ఇన్‌సెట్‌లో)

(ఆంధ్రజ్యోతి-నల్లగొండ) : నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం సర్వారం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన కుటుంబం గ్రామపాలనలోనూ తమదైన ముద్రవేసింది. రజాకార్ల చెర వీడి హైదరాబాద్ రాష్ట్రంగా ఆవిర్భవించిన తొలినాళ్లలో 1952లో గ్రామపంచాయతీలకు జరిగిన మొదటి ఎన్నికల్లో కాంచనపల్లి అమృతరావు సర్పంచ్‌గా ఎన్నికై 15 ఏళ్లు పాలించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన తల్లి కాంచనపల్లి తాయమ్మరాంచందర్ ఎన్నికై 15ఏళ్లు ఆ గ్రామాన్ని పరిపాలించారు. మూడు దశాబ్దాల పాటు ఏకధాటిగా కాంచనపల్లి కుటుంబం గ్రామాన్ని పాలించింది. నైజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరులో కాంచనపల్లి కుటుంబసభ్యులు ముఖ్యభూమిక పోషించిన నేపథ్యంలో ఆ తరం గ్రామస్థులు గ్రామాభివృద్ధి బాధ్యతలు సైతం వారికి అప్పగించి, నీరాజనాలు పలికారు. వారి ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలన సాగించి ఇప్పటితరానికి సైతం కాంచనపల్లి కుటుంబ సభ్యులు మార్గదర్శకంగా నిలిచారు.

రహదారి కోసం సొంత పొలం

పంచాయతీగా తొలినాళ్లలో తిప్పర్తి నుంచి సర్వారం గ్రామానికి కేవలం డొంక దారి మాత్రమే ఉండేది. వర్షాకాలంలో అది కుడా అంతంత మాత్రంగానే ఉండేది. అటువంటి దుస్థితిలో కాంచనపల్లి కుటుంబం సొంత పొలం నుంచి రహదారి నిర్మించి తిప్పర్తి-సర్వారం మధ్య రాకపోకలను విస్తరించయారు. అది గ్రామాభివృద్ధికి ఒక మైలురాయి. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల నిర్మించి గ్రామస్థులకు అక్షర జ్యోతి వెలిగించారు. ఇప్పటికీ వారు కట్టించిన పాఠశాలలోనే పాఠశాల కొనసాగుతోంది. నిరుపేద దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పొలిమేరల్లోని సొంతభూమిని ధారాదత్తం చేసింది. అదేవిధంగా గ్రామదేవతల కోసం గ్రామ నడిబొడ్డున అప్పుడు స్థలం కేటాయించగా, ఆ స్థలంలనే ఆ కుటుంబం గుడిని నిర్మించింది. గతంలో కాంచనపల్లి కుటుంబ సభ్యులు ఇచ్చిన స్థలంలోనే బీఆర్ఎస్ హయాంలో పంచాయతీ భవనాన్ని నిర్మించారు. గ్రామాభివృద్ధిలో ఇప్పటికీ ఆ కుటుంబం చెరగని ముద్ర వేసుకుంది.

బీఎన్‌తిమ్మాపూర్‌లో సర్పంచ్ దంపతులు...

ప్రస్తుతం సర్పంచ్ బరిలో కుమారుడు


ఎడ్ల సత్తిరెడ్డి, సుమీల

(ఆంధ్రజ్యోతి-భువనగిరి రూరల్): యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బీయన్‌తిమ్మాపూర్‌కు చెందిన భార్యాభర్తలు ఇద్దరూ సర్పంచ్‌లుగా పనిచేయగా, వారి కుమారుడు ప్రస్తుతం ఎన్నికల బరిలో నిలిచారు. ఎడ్ల సత్తిరెడ్డి, ఎడ్ల సుమీల దంపతులు ఒక్కో పర్యాయం సర్పంచ్‌లుగా పనిచేశారు. 1987లో బీఎన్‌తిమ్మాపూర్ గ్రామపంచాయతీ జనరల్ స్థానానికి కేటాయించగా సర్పంచ్‌గా ఎడ్ల సత్తిరెడ్డి ఎన్నికై 1992వరకు బాధ్యతలు నిర్వహించారు. అయితే 2014లో సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో సత్తిరెడ్డి భార్య సుమీల సర్పంచ్‌గా ఎన్నికై 2019వరకు కొనసాగారు. ప్రస్తుతం మరోమారు సర్పంచ్ స్థానం జనరల్‌కు కేటాయించగా వారి కుమారుడు ఎడ్ల వెంకట్‌రెడ్డి సర్పంచ్ బరిలో నిలిచారు.

పల్లెపల్లెకూ సొంత మేనిఫెస్టోలు

(ఆంధ్రజ్యోతి-రాజాపేట): పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటివిడతలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పూర్తి కావడంతో ప్రచారం ఊపందుకుంది. ఎవరికి వారు సోషల్‌మీడియాలను వినియోగించుకుని ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఒకరికి మించి ఒకరు అలవికాని హామీలను ఇస్తున్నారు. ఎవరికి వారు సొంత మేనిఫెస్టోలను తయారు చేసుకుని, వాటిని అమలు చేస్తామంటూ ఊదరగొడుతున్నారు. అక్కడక్కడ చర్చలు నిర్వహిస్తున్నారు. అడ్డూఅదుపు లేకుండా ఒకరిపై ఒకరు విమర్శ, ప్రతి విమర్శలకు దిగుతున్నారు. ఇలా ప్రతీ గ్రామానికో, ప్రతీ అభ్యర్థికో మేనిఫెస్టో తయారు చేసుకుని ఓటర్లకు వివరిస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా మల్లగూడెం, పుట్టగూడెం పంచాయతీలు ఏకగ్రీమవయ్యాయి. మిగిలిన 21 చోట్ల 63 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. మెజార్టీ గ్రామాల్లో ద్విముఖ పోటీ నెలకొనగా, కొన్నిచోట్ల త్రిముఖ, చతుర్ముఖ పోటీ నెలకొంది. నామినేషన్లు వేసినప్పటి నుంచే అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. కులాల వారీగా తమ కులం అభ్యర్థికి ఓటు వేయాలని కట్టడి చేస్తున్నారు. ఎలాగైనా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పావులను కదుపుతున్నారు.



రాజాపేట మండలం మల్లగూడెం గ్రామ పంచాయతీ

మోతె కాంగ్రెస్‌లో వర్గపోరు

(ఆంధ్రజ్యోతి-మోతె): సూర్యాపేట జిల్లా మోతె మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మొదలైంది. ఒకరు మరొకరిపై పైచేయి సాధించేందుకు ఇరువర్గాలు పదుల సంఖ్యలో నామినేషన్లు వేయించారు. మండలంలోని 29 గ్రామాల్లోనూ కొంతకాలంగా వర్గపోరు నడుస్తోంది. మోతె, రావిపహడ్, రాయికుంటతండా, కూడలి గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులు సైతం ఇద్దరుగా చెలామణి అవుతున్నారు. కూడలి, సిరికొండ, అన్నారిగూడెం, సర్వారంతో పాటు మరికొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు పెద్దసంఖ్యలో నామినేషన్లు దాఖలు వేశారు. సిరికొండలో 14 మంది సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడం వర్గపోరు ఏస్థాయిలో ఉందో సూచిస్తోంది. పలుచోట్ల ఏకగ్రీవమయ్యే చోట్ల వర్గపోరు అడ్డంకిగా మారింది. మాకేంటీ అన్నట్లు నాయకుల తీరు ఉందని పలువురు వాపోతున్నారు. దీంతో సామాన్య కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వర్గపోరుతో నామినేషన్లు వేసిన వారు సైతం ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కరినే బరిలో నిలిపేందుకు ఇటీవల రెండు దఫాలుగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రయత్నించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్‌లో భిన్నపరిస్థితులు ఉన్నాయి. ఎన్నికల సందర్భంగా వేసిన కమిటీలు సూచించిన వారు నామినేషన్ దాఖలు చేసి ప్రచారం మొదలుపెట్టారు. అయితే మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు రెబల్‌గా పోటీ చేస్తున్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ రూరల్/కేతేపల్లి)

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ సమీపంలోని టోల్‌గేట్స్ వద్ద పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. గురువారం సాయంత్రం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో వాహనాన్ని నిశితంగా పరిశీలించి, పంపిస్తున్నారు. తనిఖీల్లో నల్లగొండ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ విజయ్, ఎక్సైజ్ ఎస్ఐలు హారిక, చాంద్‌బీ, చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ పాల్గొన్నారు.


పంతంగి టోల్‌గేటు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రెండోసారి ఏకగ్రీవాలే...

ఆదర్శంగా నిలుస్తున్న పుట్టగూడెం, మల్లగూడెం

(ఆంధ్రజ్యోతి-రాజాపేట): గ్రామాభివృద్ధి కోసం పలు పల్లెలు ఏకగ్రీవాల బాటపడుతున్నాయి. ఎన్ని పార్టీలున్నా, తాము ఏ పార్టీలో తిరుగుతున్నా చివరకు ఊరి అభివృద్ధే లక్ష్యంగా ఏకగ్రీవంతో తమ ఐక్యతను చాటుకుంటున్నారు. ఇలా యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలో రెండో పర్యాయం కూడా సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుని పుట్టగూడెం, మల్లగూడెం గ్రామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పుట్టగూడెం గిరిజన గ్రామంలో 759 ఓటర్లు ఉండగా సర్పంచ్‌తో పాటు ఎనిమిది వార్డు స్థానాలు ఉన్నాయి. గతంలో కొండ్రెడ్డిచెరువు, పుట్టగూడెం గ్రామాలు కలిపి పుట్టగూడెం పంచాయతీగా ఉండేవి. గత బీఆర్ఎస్ హయాంలో కొండ్రెడిచెరువును ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుచేశారు. అయితే గత పంచాయతీ ఎన్నికల్లోనూ పాలకవర్గాన్ని గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏ పార్టీలో తిరిగినప్పటికీ గ్రామాభివృద్ధి కోసమే అంతా ఒక్కటై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా మల్లగూడెం పంచాయతీ తీరు అంతే. పాముకుంట పంచాయతీ నుంచి మల్లగూడెం ప్రత్యేక పంచాయతీ ఏర్పడింది. గత ఎన్నికల్లో గ్రామస్థులు తొలిసారి సర్పంచ్‌గా రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత ఎన్నికలలో కూడా పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు గ్రామాల ప్రజల ఐక్యతను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

మహారాష్ట్ర, ఏపీ నుంచి ధాన్యం తరలింపు

● 11మందిపై కేసు నమోదు



ఆలగడప వద్ద పట్టుకున్న ధాన్యం లోడ్ లారీలు, వివరాలు వెల్లడిస్తున్న మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): సరైన పత్రాలు లేకుండా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను దాటుకుంటూ నల్లగొండ జిల్లాకు అక్రమంగా ధాన్యం రవాణా చేస్తున్న 11మందిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర గొండుపిప్రికి చెందిన ఐదు ధాన్యం లారీలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు, నందిగామ తదితర ప్రాంతాలకు చెందిన ఆరు లారీలు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను దాటుకుంటూ మిర్యాలగూడ వైపు వస్తుండగా బుధవారం ఆలగడప టోల్‌గేట్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. మొత్తం 11లారీల్లో 3,122 క్వింటాళ్ల ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. లారీలను మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇచ్చినట్లు చూపుతున్న పత్రాలు సక్రమంగా లేవని, ధాన్యానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా లేనందున వారిపై కేసులు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ధాన్యాన్ని ఎవరు తెస్తున్నారు? ఎక్కడికి చేరవేస్తున్నారు? మార్గమధ్యలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఎలా దాటుకుని వచ్చారో పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇదే తరహాలో వచ్చిన 71 ధాన్యం లారీలను వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పట్టుకుని వెనక్కి పంపామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం తరలించి కేసుల పాలుకావద్దని డీఎస్పీ తెలిపారు. 11మంది లారీ డ్రైవర్లపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరావత్ సొమ్ముకు రూ.1000 నాణేలు

● చందాలు వసూలుచేసిన యూత్ సభ్యులు ● సర్వారం సర్పంచ్ అభ్యర్థిగా మహిళ నామినేషన్


సర్వారం సర్పంచ్ అభ్యర్థిగా రూపాయి నాణేలతో నామినేషన్ వేస్తున్న బుడిగె పుల్లమ్మ

గరిడేపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధి కోసం సర్వారం యూత్ క్లబ్ సభ్యులు వినూత్నంగా ఆలోచించారు. కూలీగా జీవనం సాగించే మహిళతో నామినేషన్ వేయించారు. ధరావత్ సొమ్ము కోసం గ్రామంలో రెండు రోజుల పాటు రూపాయి నాణేలు చందాలుగా వసూలుచేశారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారంలో ఈ సంఘటన జరిగింది. సర్వారం గ్రామ సర్పంచ్ పదవి బీసీ మహిళకు రిజర్వేషన్ అయింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుడిగె పుల్లమ్మ నామినేషన్ వేసేందుకు వచ్చి, ధరావత్ సొమ్ముగా రూ.1000 రూపాయి నాణేలు అందజేసింది. ఈ విషయమై బుడిగె పుల్లమ్మను పలకరించగా, తాము కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, గ్రామాభివృద్ధి కోసం యూత్ క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా చందాలు వేసుకుని తనను ఎన్నికల బరిలో నిలిపినట్లు తెలిపారు. డబ్బు పంచడం, మందు సీసాలు ఇవ్వడం వంటి ప్రలోభాలు లేకుండా, గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాననే నినాదంలో ఎన్నికలో పోటీకి నిలబెట్టినట్లు తెలిపింది. గ్రామ యూత్ సభ్యులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో డబ్బు ఆశ చూపి, ఇతరత్రా ప్రలోభ పెట్టిన అభ్యర్థులు గెలిచిన అభ్యర్థులు గ్రామాభివృద్ధిని పట్టించుకోవడంలేదని, ఇలాంటి దుస్థితికి ముగింపు పలకాలని ఎవరితోనూ వివాదం లేని పుల్లమ్మను బరిలో దింపినట్లు తెలిపారు.

పింఛన్ ఇప్పించండి సారూ..


హెల్ప్‌డెస్క్ అధికారిని పింఛన్ కోసం వేడుకుంటున్న సుశీల

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఈమె పేరు రవ్వ సుశీల. సామాజిక పింఛన్ కోసం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం క్లస్టర్ నామినేషన్ కేంద్రానికి కనిపించిన ప్రతీ నాయకులను, అధికారులను ప్రాధేయపడుతోంది. 89 ఏళ్ల సుశీలకు భర్త లేదు. కుమారుడు ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భూమి లేదు. గతంలో రేషన్ కార్డు ఉండి పింఛన్ వచ్చేది. ఏడేళ్ల కిందట సాంకేతిక కారణలతో రేషన్‌కార్డులో పేరుపోయింది. దీంతో పింఛన్ కూడా రావడం లేదు. రేషన్ కార్డు, పింఛన్ కోసం ఏళ్ల తరబడి పంచాయతీ కార్యాలయం, నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. అధికారులు, నాయకులు కొయ్యలగూడెం క్లస్టర్‌కు వస్తున్నారని తెలిసి మరో ప్రయత్నంగా వచ్చి పింఛన్ కోసం ప్రాధేయపడింది. గెలిస్తే ఈ సారి తప్పకుండా ఇప్పిస్తామని నాయకులు ఆమెకు హామీ ఇచ్చి పంపించారు.

మృత శిశువు లభ్యం

భువనగిరి టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు సమీపంలో గురువారం ఆడశిశువు మృతదేహం లభ్యమైంది. పట్టణ ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్డు నుంచి పెద్దచెరువుకు వెళ్తున్న మార్గంలోని ఓ వెంచర్‌లో మృత శిశువు ఉన్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో సం ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని స్వాధీనం చేసుకొని జిల్లాఆసుపత్రికి తరలించారు. సుమారు నాలుగు రోజుల క్రితం జన్మించి ఆడశిశువుగా తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

తుంగతుర్తి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని సూర్యాపేట తుంగతుర్తి డీటీ చిప్పలపల్లి యాదగిరి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఫ్లయింగ్‌స్క్వాడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. రూ.8,090 విలువైన 5.85 లీటర్ల బీర్లు, 2.75 వైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రావులపల్లి ఎక్స్‌రోడ్‌తండా వద్ద బెల్ట్‌దుకాణాల్లో మద్యం విక్రయిస్తున్న గుగులోతు గోపాల్ వద్ద 9.75లీటర్ల బీర్లు, 1.08లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. వారు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ గురుస్వామి, మమేష్, సాయివర్మ, మధు, మహేష్ ఉన్నారు.

● వలిగొండ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుర్కపల్లి(మునగాల) గ్రామానికి చెందిన పబ్బు వెంకటేశ్ కిరాణం దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అతడి దుకాణాన్ని తనిఖీచేయగా ఆరు బీర్లు, రెండు ఫుల్‌బాటిల్స్, 18 క్వార్టర్లు, మూడు 90ఎంఎల్ బాటిల్స్ మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.సుమారు రూ.6,486 విలువైన 8.91 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

● యాదగిరిగుట్ట రూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. సీఐ బొడ్డుపల్లి భాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామశివారులో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మల్లాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కర్రె వెంకటయ్య ఆదేశానుసారం ప్రచార వాహనాన్ని కర్రె లింగస్వామి నడుతుండగా తనిఖీచేశారు. అందులో మద్యం తరలిస్తుండటంతో పట్టుకుని వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున డబ్బు, మద్యం అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐలు యాదయ్య, కృష్ణస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్ నిర్వాహకుల బైండోవర్

పెన్‌పహాడ్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్న పలువురిని పోలీసులు బైండోవర్ చేయించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే రూ.2 లక్షల జరిమానా విధిస్తామని ఎస్ఐ గోపీకృష్ణ తెలిపారు. కార్యాక్రమంలో పీసీ రవీందర్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు

సూర్యాపేట క్రైం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్ర ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. వారిని గురువారం సూర్యాపేట కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి పీవీ రమణ ఒకరికి ఒక రోజు జైలు, రూ.2 వేలు జరిమానా, మిగిలిన నలుగురికి కలిపి రూ.6,500 జరిమానా విధించినట్లు తెలిపారు.


తుంగతుర్తి మండల కేంద్రంలో పట్టుబడిన మద్యంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

భర్తపై కోపంతో.. కుమారుడిని వాహనంలో వదిలి...


దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో బాలుడి తల్లి దుర్గాభవానికి కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు

దేవరకొండ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భర్తపై కోపంతో ఐదు నెలల కుమారుడిని అటవీ శాఖ వాహనంలో వదిలివెళ్లిన తల్లిని దేవరకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం నల్లగొండ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దేవరకొండ సీఐ వెంకట్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా తిప్పర్తికి చెందిన దుర్గాభవానికి సూర్యాపేటకు చెందిన సంతోష్‌తో రెండేళ్లక్రితం వివాహం కాగా, ఐదు నెలల కుమారుడు ఉన్నాడు. సూర్యాపేటలో నివాసం ఉంటున్న సంతోష్, దుర్గాభవాని దంపతుల మధ్య మూడు నెలలుగా వివాదం నెలకొనటంతో ఆమె కుమారుడితో తిప్పర్తికి వచ్చి ఉంటోంది. గురువారం బాలుడితో దేవరకొండకు చేరుకున్న దుర్గాభవాని దేవరకొండ - డిండి రోడ్డులో ఓ హోటల్ వద్ద నిలిపి ఉంచిన అటవీశాఖ వాహనంలో బాలుడిని వదిలిపెట్టి వెళ్లింది. హోటల్ నుంచి బయటకు వచ్చిన అటవీశాఖ సిబ్బందికి వాహనంలో ఉన్న బాలుడు తల్లి కోసం ఏడుస్తుండటంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించి బాలుడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. హోటల్ సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించడంతో పాటు సంఘటనా స్థలానికి సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న దుర్గాభవానికి అదుపులోకి తీసుకుని విచారించగా తన బిడ్డేనని అంగీకరించింది. ఈ నెల 5వ తేదీన బాలుడి తండ్రి సంతోష్‌ను పిలిపించి కౌన్సిలింగ్ చేస్తామని సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బాలుడు ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణలో క్షేమంగా ఉన్నాడని తెలిపారు. బాలుడిని వదిలిపెట్టి వెళ్లేందుకు భార్యాభర్తల మధ్య గొడవే కారణమని తెలిపారు.

విద్యుదాఘాతంతో గృహిణి మృతి

కట్టంగూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ మహిళ మృతి చెందింది. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఈదులూరులో గురువారం జరిగింది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈదులూరు గ్రామానికి ముంత పద్మ(59) కొత్త ఇంటిని నిర్మించుకునేందుకు పాత ఇంటిని కూలగొట్టి దాని పక్కనే తాత్కాలికంగా రేకుల గదిని ఏర్పాటు చేసుకుంది. అయితే రేకుల గదికి ఏర్పాటుచేసిన ఫ్యాన్‌కు ఉన్న తెగిన కరెంటు తీగలు తగలడంతో రేకులకు ఆనుకునే ఉన్న ఇనుపరాడ్‌ను తీయబోయిన పద్మ విద్యుదాఘాతానికి గురై కూలబడింది. గమనించిన భర్త ఎల్లయ్య చూసే సరికి మృతి చెందింది. పద్మ కుమారుడు సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

పొగమంచుతో జాగ్రత్త

● వాహనదారులకు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ సూచనలు



నల్లగొండ క్రైం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): చలికాలంలో రహదారులపై వెళ్లేవాహనదారులు పొగమంచుతో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. పొగమంచులో ప్రయాణం సమయంలో రోడ్డుపైన వాహనాలు వెళ్తున్నపుడు పాదాచారులు, జంతువులు, సిగ్నల్స్ సరిగా కనబడవని, ముందు వాహనాలు, ఆగి ఉన్న వాహనాలు ఎంతదూరంలో ఉన్నాయో అంచనా వేయడం డ్రైవర్లకు కష్టమవుతుందని, పొగమంచులో వెళ్లే వాహనదారులు జాగ్రత్తలు తీసుకుంటే గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవచ్చని తెలిపారు.

వాహనదారులు ఇవి పాటించాలి..

- గమ్య స్థానానికి వెళ్లేటప్పుడు ముందుగానే బయలుదేరాలి. పొగమంచు వల్ల ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేసేటప్పుడు తొందరగా వెళ్లాలనే ఆలోచనను నివారించవచ్చు.
- అతివేగాన్ని, ఓవర్‌టేక్‌ను నివారించాలి. ముందుగా ఉన్న వాహనాలు, రోడ్డు కనిపించకపోవడం వల్ల, వేగంగా వెళ్లే సమయంలో వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంటుంది. ఓవర్‌టేక్ వల్ల ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం.
- పొగమంచు వల్ల హైబీం లైట్ల నుంచి వచ్చే కాంతి విచ్ఛిన్నమయ్యే ముందు చూడడం కష్టమవుతుంది. లోబీం లైట్‌లు ఉండటం వల్ల వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు స్పష్టంగా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు ఉంటే వాటిని వాడవచ్చు.
- ముందున్న వాహనానికి మీరు వెళ్తున్న వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలి. దీని వల్ల ముందు వెళ్తున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా, వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడంతో తప్పు జరిగినా ముందు వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు.
- నిర్ధేశించిన లేన్లలో వాహనాన్ని నడపాలి. క్రమశిక్షణ లేకుండా నడిపితే ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది.
- వాహనాలు నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించాలి. అద్దాలను దించడం వల్ల పొగమంచు ఒకే దగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దీని వల్ల డ్రైవర్ దృష్టి మెరుగుపడుతుంది.
- పొగమంచు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాసేపు వాహనాన్ని ఆపి తర్వాత ప్రయాణం కొనసాగించాలి. రోడ్డు సరిగా కనపడకపోతే వాహనాన్ని నడపవద్దు. ముందున్న వాహనం ఎంత దూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్య స్థానానికి వెళ్లే తొందరలో పొరపాటు చేయవద్దు.
- వాహనానికి సంబంధించిన కిటికీ అద్దాలను వెనక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పొగమంచు అద్దాలపై పడితే దృష్టి తగ్గుతుంది. వాహనానికి ఉన్న వైపర్లను, డీఫ్రాస్టర్‌లను అవసరాన్ని బట్టివాడాలి.
- మీరు ఎటు వైపు వెళ్తున్నారో వెనుకవచ్చే వాహనానికి ముందుగా తెలిసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే వెనకవచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళ్తుందో అంచనా వేయడంలో తప్పు జరగవచ్చు. వెనక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వాలి.
- చలికాలంలో రోడ్డు తడిగా ఉండటం వల్ల వాహనాలు స్కిడ్ అవడంతో పాటు స్లిప్ అవుతాయి. నిర్ధిష్ట స్పీడ్‌తో వాహనాలు నడిపితే రోడ్ల నుంచి వాహనాలను స్లిప్ కాకుండా నివారించవచ్చు. ఒక్కసారిగా బ్రేక్ వేస్తే వాహనం అదుపుతప్పే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని బ్రేక్‌లను నెమ్మదిగా వాడాలి.

నాలుగు నెలల ఆదాయం రూ.1.23లక్షలు

భక్తులు పెరుగుతున్నా తగ్గుతున్న రేణుకాఎల్లమ్మ ఆలయ ఆదాయం

భువనగిరి టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణ శివారులోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి నాలుగు నెలల ఆదాయం రూ.1,23,160లు వచ్చింది. ఆలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఆదాయం మాత్రం గతంతో పోలిస్తే భారీగా తగ్గింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హుండీ నాలుగు నెలలుగా భక్తులు సమర్పించిన హుండీ కానుకలు గురువారం లెక్కించగా రూ.1,23,160 మాత్రమే ఆదాయం లభించింది. రెండేళ్ల క్రితం వరకు హుండీ ద్వారా నెలకు రూ.లక్షకు పైగా ఆదాయం లభించేది. కానీ ఆలయ హక్కులపై ప్రస్తుత నిర్వహకులు, ఎండోమెంట్ శాఖ మధ్య కొంతకాలంగా వివాదం నెలకొని హైకోర్టు పరిధిలోకి చేరింది. అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య కోర్టు వాయిదాల పర్వం కొనసాగుతోంది. సుమారు మూడేళ్ల క్రితం కోర్టు ఆదేశాల మేరకు ఎండోమెంట్ శాఖ ఆలయాన్ని స్వాధీనం చేసుకోగా కొన్ని రోజులకే కోర్టును ఆశ్రయించి ప్రస్తుత నిర్వాహకులు అప్పట్లోనే ఆలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. గతంలో పలుమార్లు హుండీ చోరీకి కూడా గురైంది. మరో సందర్భంలో తాళం వేసి ఉన్న హుండీ నుంచి భక్తులు సమర్పించిన కానుకలను తస్కరించిన ఘటనలు కూడా ఉన్నాయి. హుండీ ద్వారా భక్తులు సమర్పించిన సుమారు కోటి రూపాయలు ఎండోమెంట్ శాఖ పేరిట బ్యాంకులో డిపాస్‌గా ఉన్నవి. ఇప్పటికైనా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం ఆలయ నిర్వాహణపై చర్యలు తీసుకోవాలని, కోర్టు వివాదం పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఎండోమెంట్ అధికారి నిఖిల్, ఈవో నరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కించారు.

పుడమికి పుట్టెడు శోకం

- మనిషి ఉనికి, జీవనానికి మూలాధారం మట్టి
- నిస్సారం నుంచి నేలను కాపాడుకుందాం
- నేడు ప్రపంచ మృత్తిక దినోత్సవం



రైతులకు మట్టి పరీక్షల గురించి అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త కిరణ్ (ఫైల్)

మనిషి ఉనికికి, జీవనానికి మట్టి మూలాధారం. ఆరోగ్యవంతమైన నేల ఉన్నప్పుడే జనాభాను పోషించడానికి కావల్సిన ఆహారోత్పత్తి సాధ్యమవుతుంది. నానాటికీ నేల పైపొర దెబ్బతింటోంది. కాలుష్యం బారిన పడి భూమి నేడు నిస్సారమవుతోంది. ఇది ఆహార భద్రతపై ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ మట్టి ప్రాముఖ్యతను వివరించారు.

- ఆంధ్రజ్యోతి- మిర్యాలగూడ వ్యవసాయం

నేలను సంరక్షించేందుకు మొదటగా 2002లో ఇంటర్నేషనల్ యూనియన్ నేల (ఐయూఎస్ఎస్) దినోత్సవం కోసం ప్రతిపాదించింది. తర్వాత ఫుడ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్(ఎఫ్ఏవో)2013లో మద్దతు నిచ్చింది. యునైటెడ్ నేషన జనరల్ అసెంబ్లీ(యున్‌జీఏ) 2013లో డిసెంబరు 5న ప్రపంచ నేల దినోత్సవంగా ప్రకటించింది. మట్టి క్షీణత, పోషకాల కొరత రసాయనాల అధిక వినియోగం, వాతావరణ మార్పులు వంటి సమస్యలపై అవగాహన పెంచడం కోసం ఆహార భద్రతకు పర్యావరణానికి మట్టి ఎంత ముఖ్యమో ప్రపంచానికి గుర్తు చేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. మృత్తిక దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది 2025ను ఆరోగ్యమైన నేలలు-ఆరోగ్య నగరాలకు పునాదిగా నిర్ణయించారు. ఆహార భద్రత, నీటి నాణ్యత, పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలను మెరుగు పరచడంలో నేల పోషించే పాత్రను చాలా కీలకమైనది. నగరాల్లో నేల ఆరోగ్యం కాపాడటం అంటే కేవలం ఆహారోత్పత్తికి మాత్రమే కాక కాలుష్యాన్ని తగ్గించడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించుకునే సామర్థ్యాన్ని పెంచడం, తద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని సాధించడం అని నిపుణులు చెబుతున్నారు.

ఆహార భద్రత: ఆరోగ్యమైన నేలలు, స్థిరమైన పట్టణ వ్యవసాయానికి దారి తీసి నగరాల్లో ఆహార లభ్యతను పెంచుతాయి.

జీవ వైవిధ్యం: నేలలోని సూక్ష్మజీవులు, ఇతర జీవులు జీవ వైవిధ్యాన్ని కాపాడతాయి.

పర్యావరణ మెరుగుదల: నేల నాణ్యత, మెరుగైతే నీటి చొరబాట్లు పెరుగుతాయి. కాలుష్యం తగ్గుతుంది. క్షీణిస్తున్న నేల నాణ్యత కారణాలు, పర్యావసానాలు

నేల సంరక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం కావడానికి ప్రధాన కారణం వ్యవసాయం, ప్రధాన జిల్లాల్లో నేల నాణ్యత క్షీణించడం, నిరంతరంగా వాడుతున్న రసాయన ఎరువులు, అదుపులేని నీటి వినియోగం నేల క్రమక్షయం, సూక్ష్మ పోషకాల కొరత, వంటి సమస్యలతో మట్టి నాణ్యత, ప్రతి సంవవత్సరం తగ్గిపోతుంది. ఇది భవిష్యత్‌లో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది.

రైతులు పాటించాల్సిన పద్ధతులు

- రెండు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించాలి. ▸ పరీక్ష ఫలితాల ఆధారంగా లోపించిన పోషకాలకు తగ్గట్టు ఎరువుల పరిమాణాన్ని నిర్ణయిస్తే అనవసర రసాయనాల వినియోగం ఖర్చు తగ్గుతుంది.
- సేంద్రియ ఎరువుల వాడకం పెంచడం అత్యంత ప్రయోజనకరం, పశువుల ఎరువు, పచ్చి రొట్ట కంపోస్టు వంటి సేంద్రియ పదార్థాలు భూసార నాణ్యతను మెరుగు పరుస్తాయి.
- నీటి నిర్వహణలో భాగంగా బిందు సేద్యం స్ప్రింకర్ల వంటి పద్ధతులు ఉపయోగిస్తే నీటి ఆదా అవుతుంది. అంతేకాకుండా నేల క్రమక్షయం నివారిస్తుంది. ▸ పంట మార్పిడితో నేల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది. వరి, కంది, పప్పు ధాన్యాలు వంటి పంటలను మారుస్తూ వేయడంతో నేలకు విశ్రాంతి లభించి పోషక సమతుల్యత మెరుగుపడుతుంది.
- పంట అవశేషాలను నేలలో కలపడం ద్వారా నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి మట్టిలోని సూక్ష్మ జీవులు సురక్షితంగా ఉంటాయి.
- మల్చింగ్ పద్ధతి ఉపయోగించడం మంచిది. నేలపై ఆకులు, గడ్డి వంటి పదార్థాలను కప్పితే నేలలో తేమ నిల్వ ఉండి కలుపు మొక్కల పెరుగుదల తగ్గుతుంది. ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు భూమి ఆరోగ్యాన్ని ధృడంగా కాపాడుకోవచ్చు. ఉత్పాదకతను పెంచుకోవచ్చు.



‘టెట్’తో ఉపాధ్యాయుల్లో ఆందోళన

● ఉపాధ్యాయుల సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



భువనగిరి టౌన్, మోత్కూరు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షకు తప్పనిసరి చేయడంతో వారిలో ఆందోళన నెలకొందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. టెట్ పరీక్షపై ఆయన గురువారం పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడారు. 2010 ఆగస్టు 23వ తేదీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ పరీక్ష తప్పని సరికాదని అన్నారు. అయితే గతంలో సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష తప్పనిసరి కాదని ప్రభుత్వాలు చెప్పడంతో అప్పట్లో పలువురు పరీక్షకు గైర్హాజరయ్యారని, కానీ అకస్మాత్తుగా టెట్ అర్హత తప్పనిసరి పేర్కొనడం వారికి అన్యాయం చేసినట్టేనని అన్నారు. అవసరమైతే ఆర్‌టీఈ 2009, ఎస్‌సీటీఈ 1993 చట్టాలను సవరించాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల సానుకూలత చూపాలన్నారు. తమ వినతి మేరకు ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి పార్లమెంటులో ఉపాధ్యాయుల సమస్యను ప్రస్తావించారని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య తెలిపారు.

జాతీయస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

● 11 అవార్డులు సొంతం చేసుకున్న హుజూర్‌నగర్ గురుకుల విద్యార్థులు



అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్, డిసెంబరు 4, (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎస్సీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆర్ట్ విభాగంలో 11 అవార్డులు సాధించారు. ప్రిన్సిపాల్ దున్నా వెంకటేశ్వర్లు, ఆర్ట్ టీచర్ సూరేపల్లి నాగజున్‌కు జాతీయ కళాతపస్వి అవార్డును అందజేశారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో జరిగిన మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్ లెవల్-1 విభాగంలో విద్యార్థులు బంగారు పతకాలు, సిల్వర్ పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో స్టిల్ లైఫ్ పెయింటింగ్‌లో 9వ తరగతి విద్యార్థి చడపంగు సాయిన వీన్, ఆర్ట్‌మేస్ట్రో అవార్డు, అండ్ ట్రోఫీ, గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా అభిషేక్, గోపి, మధుబాబు, హర్షిత్, మైకిల్, శివకుమార్ కూడా గోల్డ్ మెడల్స్ సాధించారు. కాగా టి. ఉదయ్, ఉదయ్‌కిరణ్, అజయ్‌కుమార్, ఆకాశ్‌లు సిల్వర్ మెడల్స్ సాధించారు. జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్‌లో టాటూ మేకింగ్, స్కెచ్, గ్రీటింగ్ కార్డు మేకింగ్, కొలాజ్, ఫొటోగ్రఫీ, కార్టూన్ మేకింగ్, కలరింగ్, హ్యాండ్ రైటింగ్, స్టిల్ లైఫ్ పెయింటింగ్, క్యారిచేయింగ్, వివిధ విభాగాల్లో, ఆర్ట్ విభాగంలో గురుకుల విద్యార్థులు జాతీయ లెవెల్ గ్లోబల్ అవార్డు సాధించారు. కాగా ఎస్సీ గురుకుల పాఠశాలకు గ్లోబల్ ఆర్ట్ అవార్డు కైవసం చేసుకుంది. ఆన్‌లైన్‌లో నవంబరు మొదటి వారంలో ఆర్ట్ విభాగంలో పోటీలు నిర్వహించగా విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఆర్ట్ టీచర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. కాగా గురువారం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ప్రమీల, నందానాయక్, వెంకన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



బహిరంగ లేఖ పత్రాలు విడుదల చేస్తున్న బీసీ సంఘం నాయకులు

దేవరకొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, చట్టభద్రత కల్పించాలని, దేవరకొండ నియోజకవర్గంలోని ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందించాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖ పత్రాలను గురువారం విడుదల చేసి మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, వృత్తి విద్య కోర్సులు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.6500 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదలచేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు భాస్కరచారి, కోటేశ్వర్‌రావు, చౌహన్, శ్రీనివాసచారి, అంకం చంద్రమౌళి, శివగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటి మట్టం 579.20 అడుగులు

నాగార్జునసాగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 579.20 అడుగులుగా (280.6992టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6,097 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 16,797 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా ఎగువ నుంచి 16,797 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి వరదకాల్వకు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి నీటి విడుదలను నిలిపివేశారు.

పల్లెపోరు.. కళ తప్పిన పట్టణ వ్యాపారం

● పట్టణాలకు తగ్గిన గ్రామస్థుల రాక ● గిరాకీలు తగ్గి వ్యాపారాలు డీలా ● పట్టణాల్లో వ్యాపారంపై ఎన్నికల ప్రభావం



భువనగిరి టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రభావం పట్టణాలపై పడుతోంది. పట్టణాలు, గ్రామాల్లోని కూలీల అధారిత పనులకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల నుంచి వచ్చేవారి సంఖ్య తగ్గడంతో పట్టణాల వ్యాపారాలు తగ్గాయి. మూడు దఫాలుగా జరగనున్న ఎన్నికలు ముగిసే వరకు ఇలాగే ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. వివాహాలకు శుభ ముహూర్తాలు లేకపోవడంతో, గ్రామపంచాయతీ ఎన్నికల కారణంగా వ్యాపారాలు తగ్గడంతో పలువురు వ్యాపారులు బిజినెస్ హాలిడేస్‌గా భావిస్తూ భావిస్తూ తమకు నచ్చిన విహార, ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్తున్నారు.

పనులపై ప్రభావం..


పనుల నిమిత్తం గ్రామస్థులు ప్రతిరోజూ తమ సమీపంలోని పట్టణ ప్రాంతాలకు వచ్చి పోతుంటారు. కానీ గ్రామాల్లో ఎన్నికల హడావిడితో గ్రామస్థులు పట్టణాలకు తాత్కాలికంగా రావడం తగ్గించినట్లు తెలుస్తోంది. అత్యవసరమైన ఆసుపత్రి తదితర పనుల కోసం వస్తూ వెంటనే ముగించుకొని తిరుగుబాట పడుతున్నారు. బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణికుల సంఖ్య తగ్గగా, పలు దుకాణాల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. హోటళ్లు, గ్రామస్థులతో కిటకిటలాడే పట్టణాల్లోని అడ్డాల్లో సందడి తగ్గింది. ఇళ్లలో పని చేస్తున్న మహిళలు సైతం కొద్దిరోజుల పాటు రాబోమని ముందుగానే చెబుతుండడం గమనార్హం. వ్యవసాయ పనులకు వెళ్లేందుకు కూలీలు విముఖత చూపుతుండడంతో వరి నాటు పనులను ఎన్నికలు ముగిసే వరకు వాయిదా వేసుకున్నట్టు పలువురు రైతులు పేర్కొంటున్నారు. అలాగే పలు రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఉన్నప్పటికీ గ్రామాలకు చెందిన పలువురు భవన నిర్మాణ తదితర రంగాలలో కూలీ పనులను వచ్చే వారు. కానీ ఎన్నికల సీజన్‌తో వారందరూ పనులకు ముఖం చాటేస్తున్న పరిస్థితి. అలాగే ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు కూలీలను, కార్మికులకు అక్కడి ఎన్నికల అభ్యర్థులు చేస్తున్న ప్రభావితంతో సెలవులు తీసుకుని ఊరిబాట పడుతుండడంతో పట్టణాలలోని దుకాణాలు, వ్యవసాయ బావుల వద్ద, భవనాలు, అపార్ట్‌మెంట్లు పనుల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అయితే పట్టణాలలోని కళాకారులకు గ్రామ పంచాయతీ ఎన్నికలతో ఉపాధి లభిస్తుండటం విశేషం. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల గుణగణాలను, లక్ష్యాలను, సేవా తత్పరతను చాటుతూ రాసిన పాటలను రికార్డింగ్ చేసి ఒక్కో పాటకు రూ.10వేల వరకు కళాకారులు లబ్ధిపొందుతున్నారు.

ఎంపిక చేసుకున్న దుకాణాల్లో...

గెలుపే లక్ష్యంగా బరిలోకి తిగిన అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసేందుకు పట్టణాల్లో ఎంపిక చేసుకున్న కొన్ని దుకాణాల్లో పెద్ద మొత్తంలో తాయిలాలు కొనుగోలు చేస్తున్నట్లు ప్రచారం. వస్త్ర దుకాణాల్లో చీరలు, డ్రెస్సులు, జ్యువెల్లరీలలో వెండి కుంకుమ భరణీలు, కాళ్ల వెండి పట్టీలు కొనుగోలు చేస్తున్నట్లు ప్రచారం. పోటీ చేస్తున్న వారు ఈ పాటికే కొనుగోలు లేదా ఆర్డర్ ఇచ్చినట్లు సమాచారం.

పత్తి సాగు కాలాన్ని పొడిగిస్తే నష్టం

● ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి ● రైతులకు కేవీప శాస్త్రవేత్త చంద్రశేఖర్ సూచనలు



ఈ వానాకాలం సీజన్‌లో సాగు చేసిన పత్తి సాగు కాలాన్ని పొడిగిస్తే రైతులకు నష్టం కలుగుతుందని, పత్తి పంటను తొలగించి దాని స్థానంలో ప్రస్తుతం ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ రైతులకు సూచించారు.

- ఆంధ్రజ్యోతి- మిర్యాలగూడ వ్యవసాయం

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతికి అనుకూలంగా ఉన్నాయి.

● డిసెంబరు నెల చివరి నాటికి పత్తితీత పూర్తి చేసుకోవాలి. పంట కాలాన్ని జనవరి వరకు పొడిగిస్తే పంటలో గులాబీరంగు పురుగు సంతతి పెరిగి గుడ్డి(నాణ్యతలేని) పత్తి ఎక్కువగా వస్తుంది. వచ్చే ఏడాది సాగు చేసే పంటను ఆశించి నష్టం చేస్తుంది.

● పత్తి ఏరిన తర్వాత చేనులో పశువులను, గొర్రెలు, మేకలు మేపుకోవాలి.

● పత్తి కట్టెను కాల్చివేస్తే భూమిలో ఉన్న మిత్రపురుగులు నశించి భూమికి నష్టం జరుగుతుంది. పురుగు ఆశించిన పంటను నిల్వచేస్తే దెబ్బతింటుంది. ● పత్తిచేను కట్టెను రోటావేటర్ లేదా షెడ్డర్ సహాయంతో భూమిలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది.

● పత్తి పంటను తొలగించిన భూమిలో నీటి వసతి ఉంటే రెండో పంటగా ఆరుతడి పంటలైన పెసర, మినుము, వేరుశనగ, నువ్వులు లేదా కూరగాయలు వంటివి సాగు చేసుకుంటే రైతులకు ప్రయోజనంతో పాటు భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయి.

వరి నారుమళ్లకు రక్షణ ఇలా..

చౌటుప్పల్ టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ మండలంలో వరి నారు మళ్లకు జంతువుల నుంచి రక్షణకుగాను రైతులు చర్యలు చేపట్టారు. అడవి పందులు, నెమళ్లు, కోతుల బెడద నుంచి రక్షణ పొందడానికి వరి నారు మళ్ల చుట్టూ రంగు రంగుల వస్త్రాలను కట్టారు. ప్రధానంగా అటవీ, గుట్టల ప్రాంతాల్లో వీటి బెడద అధికంగా ఉండడంతో రైతులు ఇలాంటి చర్యలను చేపట్టారు. రంగు, రంగుల వస్త్రాలను చూసి జంతువులు భయపడి దూరంగా వెళ్లి పోతాయని, లేనిపక్షంలో నారుమళ్లు నాశనం చేస్తాయని రైతులు పేర్కొంటున్నారు.



లక్కారంలో నారుమడికి చుట్టూ ఏర్పాటు చేసిన వస్త్రాలు

బరిలో నిలబడి.. హోరాహోరీ

తుది జాబితా ప్రకటించిన అధికారులు

పలుచోట్ల ఏకగ్రీవాలు

కొన్ని గ్రామాల్లో నువ్వా.. నేనా..?

తిప్పర్తి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న మొదటి విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. దీంతో అధికారులు పోటీలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల పేర్ల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. శుక్రవారం నుంచి ప్రచారం మొదలు పెట్టనున్నారు. వారం రోజులు గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొననుంది.

తిప్పర్తి మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే 3 గ్రామపంచాయతీలు మర్రిగూడెం, సోమోరిగూడెం, కంకణాలపల్లి గ్రామాల అభ్యర్థులు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 23 పంచాయతీల్లో 65మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎంపీడీవో సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 23 గ్రామ పంచాయతీల్లో 20 గ్రామ పంచాయతీల్లో మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదే విధంగా తానేదార్పల్లి, సర్వారం గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉండగా అనిశెట్టిదుప్పలపల్లి, అంతయ్యగూడెం గ్రామాల్లో సీపీఎం పార్టీ బలపర్చిన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తంగా రెండు ప్రధాన జాతీయ పార్టీల నుంచి 4 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల పోటీ జరగనుంది.



మర్రిగూడ: కమ్మగూడెం గ్రామపంచాయతీ

29 గ్రామాల్లో 87 మంది సర్పంచ్ అభ్యర్థులు

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా 2 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. వెలుగుపల్లి, మేళ్లదుప్పలపల్లి గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో ఉండగా, బీజేపీ, బీఆర్ఎస్ అలవెన్స్‌లో బీజేపీ పోటీ చేస్తుంది. మిగిలిన 27 గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 29 గ్రామపంచాయతీలో 87 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. అన్నెపర్తి, యందోమలపల్లి, దండెంపల్లి, నర్సింగ్‌బట్ల, పాతూరు, చెన్నుగూడెం, జిచెన్నారం, అనంతారం గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు గట్టి పోటీలో ఉన్నారు.

నల్లగొండ మండలంలోని రసూల్‌పురం సర్పంచ్‌గా గుండెబోయిన వెంకన్నయాదవ్, ఖుదావన్‌పూర్ సర్పంచ్‌గా మంగదుడ్ల రాణివెంకన్నయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కేతేపల్లి: మండలంలోని 16గ్రామ పంచాయతీ సర్పంచులు, 160 వార్డు స్థానాలకు గాను 15 సర్పంచ్ స్థానాలకు 147 వార్డు స్థానాలకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్నాయి. ఈ మండలంలో బీసీ జనరల్‌గా ఉప్పలపహాడ్ సర్పంచ్ పదవితో పాటు మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన 13 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు ఆయా పదవులకు నామినేషన్లు వేసిన పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా 15గ్రామాల సర్పంచ్ పదవులకు 46 మంది, 147వార్డు స్థానాలకు 342మంది అభ్యర్థులు తమ భవితవ్యం తేల్చుకోవడానికి పోటీలో నిలిచారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవికి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

కేతేపల్లి: కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీరం జాన్‌రెడ్డి, కొర్లపహాడ్: గుత్తా మధుసూదన్‌రెడ్డి, కొండేటి సైదిరెడ్డి, ఇనుపాముల: బొజ్జ సుందర్, బొజ్జ అరవింద్, కొండ్ర జోగయ్య, చెరుకుపల్లి: అల్లి సంధ్యారాణి, అవిరెండ్ల పద్మ, పిట్టల మనీష, బొస్క శైలజ, మచ్చ జ్యోతి, కొత్తపేట: దాసరి సునీత, చందునట్ల స్వరూప, చింత విజయ, గుడివాడ: రాచకొండ నాగమ్మ, రాచకొండ సుమలత; కాసనగోడు: కందుల మోహన్, అక్కెనపల్లి సంగీత, కుంచం సోమయ్య, కుంచం అశోక్, బొప్పారం: దుర్గం శైలజ, దుర్గం అంజమ్మ, తుంగతుర్తి: గూడపూరి జానయ్య, లకపాక రాజయ్య, కొప్పోలు: బోళ్ల జ్ఞానలత, నంద్యాల లక్ష్మమ్మ, మట్టిపల్లి లింగమ్మ, కాశమల్ల కళమ్మ, చీకటిగూడెం: కోట విజయలక్ష్మి, నల్లపు రేణుక, వడ్డె రాణమ్మ, భీమారం: చిమట పద్మ, బడుగుల కవిత, ఇప్పలగూడెం: చాపల సాహితి, మేకల రాజకుమారి, కొండకిందిగూడెం: కల్లు సుదర్శన్‌రెడ్డి, కోట్ల సైదులు, మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, అల్లి ప్రభాకర్, వంగూరి వెంకన్న, కోట్ల కరుణాకర్, దొంతం అంజయ్య, బండపాలెం: పెండ్యాల శ్రీనివాసరావు, వంగూరి జానయ్య, చెవుగోని నాగయ్య పోటీలో ఉన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కేతేపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల తుది జాబితాలను ప్రకటించారు.

కమ్మగూడలో ఒక్క వార్డుకే ఎన్నిక

మర్రిగూడ: మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామంలో 1299మంది ఓటర్లు ఉన్నారు. గ్రామపంచాయతీకి ఎస్టీ మహిళ రిజర్వేషన్ కేటాయించారు. అయితే ఈ సర్పంచ్ పదవికి ఇద్దరు మహిళ అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా ఇద్దరు మహిళ అభ్యర్థులు సర్పంచ్ పదవికి బరిలో ఉన్నారు. అదేవిధంగా ఈ గ్రామపంచాయతీ పరిధిలో 8వార్డులు కూడా ఉన్నాయి. ఈ నెల 3న బుధవారం రోజున నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా సర్పంచ్ బరిలో ఉన్న రమావత్ బస్సీలాల్ లక్ష్మి అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అదేవిధంగా 8వార్డులకు గాను 1,2,3,4, 5,7,8 వార్డులకు సంబంధించి అభ్యర్థులు కూడా ఉపసంహరించుకున్నారు. దీంతో బరిలో ఉన్న రమావత్ విజయలక్ష్మితో పాటు ఏడు వార్డుల సంబంధించిన సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేవలం ఒకే ఒక్క 8వ వార్డుకు బరిలో ఉన్న సభ్యులు ఉపసంహరణ చేపట్టలేదు. ఇద్దరు రంగంలో ఉండటంతో ఈ నెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో 6వ వార్డుకు ఎన్నిక జరగనున్నది.

కనగల్: కనగల్ మండలంలో ఏకగ్రీవమైన తేలకంటిగూడెం, బచ్చన్నగూడెం జీపీలను మినహాయిస్తే మిగిలిన 29 జీపీల సర్పంచ్ పదవుల కోసం 88మంది, వార్డు స్థానాలకు 487 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని మండల ఎన్నికల అధికారి (ఎంపీడీవో) వేదరక్షిత తెలిపారు. వీరికి ఇప్పటికే గుర్తులను సైతం కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 11వన జరిగే ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

కాంగ్రెస్ పార్టీలో

పలువురి చేరిక

నార్కట్‌పల్లి, డిసెంబరు 4, (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నాయకుడు నార్కట్‌పల్లి పట్టణ మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యుడు బానాల భాస్కర్‌రెడ్డి, చాంద్‌పాషా గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, బండ సాగర్‌రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి జెరిపోతుల భరత్, ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బహిష్కరణ

శాలిగౌరారం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కందుల అనిత, ఆకారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనిత, చంద్రకళ వీరిద్దరూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు, పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

యువకులకు క్రీడా సామగ్రి అందజేత


యువతకు క్రీడా సామగ్రి అందజేస్తున్న అనంత రాజుగౌడ్

మర్రిగూడ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలో యువకులకు వాలీబాల్, క్రికెట్, కబడ్డీకి సంబంధించిన క్రీడా సామగ్రిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంత రాజుగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, క్రీడల్లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నర్సింగ్ నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య, నీల భాస్కర్, మాజీ సర్పంచ్ పాండు, కోట్ల మధుకర్, దూసరి లక్ష్మయ్య, బోయపల్లి రాజు, శేఖర్‌రెడ్డి, దూసరి భాస్కర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకే మద్దతు'

తిప్పర్తి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, నల్లగొండ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించిన విధంగా అభ్యర్థులను ప్రకటించామని కోర్ కమిటీ సభ్యుడు పాశం సంపత్‌రెడ్డి తెలిపారు. తిప్పర్తి మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీల్లో పార్టీ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించామని, పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి సతంత్ర అభ్యర్థులుగా పోటీలోకి వెళ్లేవారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గ్రామాల వారీగా అనిశెట్టి దుప్పలపల్లి: అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, అంతయ్యగూడెం: బ్రహచారి, రాయినిగూడెం: బొంత నాగయ్య, తానేదార్‌పల్లి: కారె శ్రీరాములు, జొన్నగడ్డలగూడెం: వేంరెడ్డి అనురాధ, రాజుపేట: వాడాల సువర్ణ, గంగన్నపాలెం: మామిడి మమత, కాశీవారిగూడెం: ఎస్‌కె.అలీ, తిప్పర్తి: బద్ధం రజిత, సర్వారం: మర్రి నర్సయ్య, సిలార్‌మియాగూడెం: కొత్తపల్లి శ్రీనివాస్, ఇండ్లూరు: పాపకంటి సైదులు, వెంకటాద్రిపాలెం: దొంతినేని నాగేశ్వర్‌రావు, మాతంగి: హేమలత, ఎర్రగడ్డలగూడెం: ఎల్లెంల సతీష్‌రెడ్డి, జంగారెడ్డిగూడెం: దాసరి జానయ్య, రామలింగాలగూడెం: ముత్తినేని శ్యాంసుందర్, గడ్డికొండారం: చెన్నపాక జ్యోతి, మామిడాల: పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, యాపలగూడెం: మొకిరాల భారతి, గోదోరిగూడెం: నామ చక్రవర్తి, ఎల్లమ్మగూడెం: ఊట్కూరి వాణి, ఆరెగూడెం: సిద్ది జ్యోతిని ప్రకటించినట్లు వారు తెలిపారు.

వరి కొయ్యలను కాల్చవద్దు : ఏవో

నాంపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రైతులు వరికొయ్యలను కాల్చివేయొద్దని మండల వ్యవసాయ అధికారి బండారు శివ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు వరి, పత్తి పంటలు కోసిన తర్వాత పంట వ్యర్థాలను రైతులు పొలాల్లోనే కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యానికి దారి తీస్తుందని అన్నారు. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో సేంద్రియ కర్బనశాతం తగ్గుతుందని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల కొంత కాలానికి నేల నిస్సారంగా మారుతుందన్నారు. భూతాపం వల్ల కరువు పరిస్థితులు తలెత్తుతాయని, వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు. పంట వ్యర్థాలను డీకంపోజర్ సహాయంతో కుళ్లిపోయేలా చేయవచ్చని ఏవో సూచించారు. పంట కోసిన తర్వాత వ్యర్థాలను భూమిలో కలియ దున్నేయాలని, అవి కుళ్లి నేల మరింత సారవంతమవుతుందని అన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

నార్కట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం రాత్రి పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. అయ్యప్ప మాల ధరించిన స్వాముల భజన కీర్తనలు, స్వామియే శరణం అయ్యప్ప అనే శరణుఘోషల మధ్య పదునెట్టాంబడి ఉత్సవం వైభవంగా జరిగింది. నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన పసునూరి దయాకర్ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, పూలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అల్పాహారాన్ని అందజేశారు. గురుస్వామి బెల్లి వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ పడిపూజ మహోత్సవంలో పసునూరి వాసవి, వెంకట్, బండారు శ్రీనివాస్, గీత, పసునూరి అశోక్, రాపర్తి మోహన్, ఆలయ ధర్మకర్తలు గడ్డం శివరాం, పుల్లెంల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజలో పాల్గొన్న భక్తులు

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం


నల్లగొండ పట్టణంలోని డీఈవో కార్యాలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం





నల్లగొండ పట్టణంలోని డీఈవో ఆఫీసు ఎదురుగా అంబేడ్కర్ విగ్రహం మలుపు వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు విస్తరణ సందర్భంగా ఇక్కడ రోడ్డు వెంట ఉన్న దుకాణాలను తొలగించారు కానీ ఈ స్తంభాన్ని మాత్రం తీయలేదు. ఇబ్బందికరంగా మారిన ఈ విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటో గ్రాఫర్, నల్లగొండ)

అలరించిన ఘంటసాల పాటలు


ఘంటసాల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ కల్చరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలూకా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్ ముఖ్యఅతిథులు హాజరై ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 15మంది పెన్షనర్స్ గాయకులు పాల్గొని ఘంటసాల పాటలను ఆసక్తికరంగా పాడి అబ్బురపరిచారు. ప్రతిభ కనబర్చిన గాయకులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో గాయకులు, సంఘం నాయకులు టీ.రమేష్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి జి. వెంకట్‌రెడ్డి, జిల్లా శ్రీశైలం, మోహన్‌రావు, రామలింగం, ఆంజనేయులు, శేషారెడ్డి, గోపాల్‌రెడ్డి, కేశవాచారి, లక్ష్మయ్య, బాలరాజు, కత్తుల శంకర్, నర్సింహారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


కేతేపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న సీఐ కొండల్‌రెడ్డి

కేతేపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని శాలిగౌరారం సీఐ ఎ.కొండల్‌రెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రం కేతేపల్లిలో గురువారం రాత్రి శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి, తిప్పర్తి ఎస్ఐలు యు.సతీష్, శంకర్, కేతేపల్లి, తిప్పర్తి పోలీస్‌స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బైరవునిబండ, కొత్తపల్లిలో పోలీస్ కవాతు

శాలిగౌరారం: గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా శాలిగౌరారం మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో గురువారం పోలీస్ కవాతు నిర్వహించారు. శాలిగౌరారం మండలంలోని బైరవునిబండ, ఎన్‌జీ.కొత్తపల్లి గ్రామాల్లో పోలీసు కవాతులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కవాతులో కట్టంగూరు ఎస్ఐ ఎం.రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.


కొత్తపల్లిలో కవాతులో పాల్గొన్న పోలీసులు

కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి

సమష్టిగా కృషి చేయాలి

● సర్పంచ్ అభ్యర్థులతో మంత్రి కోమటిరెడ్డి మంతనాలు


మంత్రి వెంకట్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏకగ్రీవ సర్పంచ్

కనగల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులతో గురువారం కనగల్‌లో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి, కనగల్ మండలంలోని అన్ని జీపీలను గెలుచుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధికి పాటు పడే వారికే ఓటర్లు పట్టం కట్టాలన్నారు. ఇదిలా ఉంటే ఏకగ్రీవమైన తేలకంటిగూడెం సర్పంచ్ బైరు నాగమణి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆమె మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. కాగా ఏక గ్రీవమైన సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను మంత్రి అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీలు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆర్‌టీఏ మెంబర్ రాజురెడ్డి, నాయకులు నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్, చిట్ల వెంకన్నగౌడ్, లింగయ్యగౌడ్, హఫీజుద్దీన్, గోలి జగాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, జియావుద్దీన్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ రిఫరీగా యూనుస్ కమాల్

నల్లగొండస్పోర్ట్స్, డిసెంబర్ 4(ఆంధ్రజ్యోతి): తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే 14వ నేషనల్ సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు నల్లగొండకు చెందిన తైక్వాండో కోచ్ యూనుస్ కమాల్ నేషనల్ రిఫరీగా నియమితులైయ్యారు. ఈమేరకు గురువారం తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ఇండియా సెక్రటరీ జనరల్ ఆర్‌డి. మంగేషకర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు రిఫరీగా వ్యవహరిస్తారు. నేషనల్ రిఫరీగా ఎంపిక కావడంపై కోచ్ అంబటి ప్రణీత్ హర్షం వ్యక్తం చేశారు.







ఒక్కో దిక్కు... ఒక్కో సమయం

నల్లగొండ పట్టణంలోనే గడియారం సెంటర్ పేరుగాంచింది. సెంటర్‌లో ఏర్పాటు చేసిన టవర్ వల్లే క్లాక్‌టవర్‌గా నామకరణం చేశారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన వారికి నాలుగు దిక్కులా ఉన్న గడియారాలు సమయాన్ని తెలియజేసేవి. ప్రస్తుతం నిర్వహణ లేక ఒక్క దిక్కుకు ఒక్కో సమయాన్ని చూపిస్తున్నాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడియారం పార్కును ఎంతో అందంగా మార్చినా గడియారాలకు మరమ్మతు చే యాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటో గ్రాఫర్, నల్లగొండ)

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 27.0
కనిష్ఠం 16.0
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 5 డిసెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	579.20 (280.6992)	16,797	16,797
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.36)	252.19	746.53
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0354)	3,500	400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.250

ఢీ అంటే ఢీ



- కాంగ్రెస్‌తో సై అంటున్న బీఆర్ఎస్
- పంచాయతీ సమరంలో పోటాపోటీ
- సర్పంచ్ బరిలో స్వల్ప స్థానాల్లోనే బీజేపీ పోటీ
- పార్టీ శాఖలున్న చోటే వామపక్ష అభ్యర్థులు
- కాంగ్రెస్‌లో తిరుగుబాటు బెడద

నల్లగొండ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): జిల్లాలో పంచాయతీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఢీ అంటే ఢీ అంటూ తలపడుతున్నాయి. కాంగ్రెస్ అధికారికంగా మద్దతిచ్చిన అభ్యర్థులకు కొన్నిచోట్ల తిరుగుబాటు అభ్యర్థుల బెడద కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచినప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చేటప్పటికీ బీజేపీ ప్రభావం నామమాత్రంగా మారడంతో ఆ పార్టీ మద్దతుదారులు స్వల్ప సంఖ్యలో పోటీలో నిలిచారు. జిల్లాలో అత్యంత ప్రభావం చూపే కమ్యూనిస్టు పార్టీల నాయకులు సైతం స్థానిక బరిలో వెనకబడ్డారు. పార్టీ శాఖలు, ఓట్ బ్యాంక్ ఉన్నచోట్లనే అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి పోటీచేస్తుంటే, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీచేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అవగాహనతో బరిలో నిలిచారు.

ఆసక్తికర పోరుకు సిద్ధమైన పంచాయతీలు

మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో ఆసక్తికర పోరుకు తెరలేచింది. ఎన్నికలు జరిగే 579 పంచాయతీల్లో సీపీఐ, సీపీఎంకు మద్దతుగా నిలిచిన సీట్లలో మినహా మిగిలిన అన్నిచోట్లా కాంగ్రెస్ పోటీలో ఉంది. బీఆర్ఎస్ సైతం స్వల్ప స్థానాల్లో బీజేపీతో మరికొన్నిచోట్ల కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, మిగిలిన అన్నిచోట్లా అభ్యర్థులను నిలబెట్టి ఢీకొడుతోంది. బీజేపీ నుంచి నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో 40 చోట్ల సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో మరో 40చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 579 పంచాయతీలకు సీపీఎం 40చోట్ల, సీపీఐ 15 చోట్ల సర్పంచ్ అభ్యర్థులను బరిలో నిలిపాయి. ధర్మసమాజ్‌పార్టీ నాయకులు పదిచోట్ల సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడుతుండగా, బీజేపీ నాయకులు స్వగ్రామాల్లో, క్యాడర్ ఉన్నచోట్ల బరిలో దిగారు. పార్టీ క్యాడర్, శాఖలున్న చోట్ల వామపక్షాలు అభ్యర్థులను నిలబెట్టాయి. చండూరు మండలం ఇడికూడ సర్పంచ్‌గా దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కోడలు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవడంతో ఆ గ్రామంలో పోటీ ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ

జిల్లాలో మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే 600 గ్రామపంచాయతీల్లో 21 పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 579 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సమరానికి తెరలేచింది. అన్ని సర్పంచ్ స్థానాల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు, బీఆర్ఎస్ మద్దతుదారులు సై అంటే సై అనే రీతిలో పోటీపడుతున్నారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి మద్దతు దొరక్కపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన పలువురికి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించడంతో ఆ గ్రామాల్లో రసవత్తర పోరుకు తెరలేచింది. నల్లగొండ నియోజకవర్గంలో నాలుగుచోట్ల బీజేపీ సర్పంచ్ అభ్యర్థులకు బీఆర్ఎస్ మద్దతు ఇవ్వగా, మిగిలిన చోట్ల బీఆర్ఎస్‌కు బీజేపీతో అవగాహన కుదుర్చుకుంది. నకిరేకల్ నియోజకవర్గంలో 22 గ్రామాల్లో కాంగ్రెస్ నుంచే ఇద్దరేసి అభ్యర్థులు బరిలో ఉండగా, దాదాపు పది గ్రామాల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేస్తున్న ఒక అభ్యర్థికి బీఆర్ఎస్

- మిగతా 8వ పేజీలో...

మూడో విడత రెండో రోజు నామినేషన్లు ఇలా..

పంచాయతీ ఎన్నికలు మూడో విడత దేవరకొండ డివిజన్‌లో రెండో రోజు గురువారం నామినేషన్ల పర్వం కొనసాగింది. డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డుమెంబర్ స్థానాలకు 397 మంది సర్పంచ్ స్థానాలకు, 739 మంది వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రతీ రూపాయి

లెక్క చెప్పాల్సిందే

- నామినేషన్ నుంచి ఎన్నికలు ముగిసే వరకు
- నూతన బ్యాంకు ఖాతా ద్వారానే చెల్లింపులు
- 45 రోజుల్లో లెక్క చూపకుంటే పదవి గోవిందా
- మూడేళ్లు అనర్హత వేటు



మోత్కూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓడినా, గెలిచినా ప్రచారం కోసం పెట్టిన ప్రతీ రూపాయి ఖర్చు లెక్క ఎన్నికల కమిషన్‌కు చెప్పాలి. ఏ విడత జరిగే ఎన్నిక అయినా నామినేషన్ వేసిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకు (15 రోజులు) సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన ప్రతీ అభ్యర్థి ఎన్నికల కోసం నిర్వహించిన లావాదేవీలు నమోదు చేయాల్సిందే. అందుకు ప్రతీ అభ్యర్థి బ్యాంకులో కొత్తగా ఖాతా తెరిచి, ఆ ఖాతా ద్వారానే ఎన్నికలకు ఖర్చు చేయాలి. పాత ఖాతాను వినియోగించినట్టయితే అందులో నిర్వహించే ఇతర లావాదేవీలకు సైతం వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇది అభ్యర్థులకు తలనొప్పిగా మారుతుంది. అందుకే కొత్త ఖాతాలు తెరవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. నామినేషన్ పత్రంతో పాటు బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతిని కూడా జతపరచడం తప్పనిసరి.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5వేల జనాభాకు మించిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.2.50లక్షలు, వార్డు సభ్యుడు రూ.50వేలు మాత్రమే ఎన్నికల వ్యయం చేయాలి. 5వేల జనాభాలోపు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.1.50లక్షలు, వార్డు సభ్యుడు రూ.30వేల వరకు ఖర్చు చేయవచ్చు. ఖర్చు పరిమితి మించితే వేటు పడుతుంది.

45రోజుల్లో లెక్కలు ఇవ్వాలి

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు మూడు విడతలుగా ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించాలి. ప్రచార ప్రారంభంలో మొదటిసారి, ప్రచారం మధ్య దశలో రెండోసారి, పోలింగ్‌కు ముందు రోజు మూడోసారి లెక్కలు ఇవ్వాలి. ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లో అభ్యర్థులు వారి ఖర్చు లెక్కలు ఎన్నికల అధికారులకు తగిన బిల్లులతో సమర్పించాలి. ఎన్నికల ఖర్చులు నామినేషన్ పత్రంలో సూచించిన బ్యాంకు ఖాతా ద్వారానే నిర్వహించాలి. ఓడినా, గెలిచినా ఖర్చు లెక్కలు ఇవ్వాల్సిందే. గెలిచిన అభ్యర్థులు ఖర్చు లెక్కలు ఇవ్వకుంటే పదవి పోతుంది. ఓడిన అభ్యర్థులు ఇవ్వకుంటే మూడేళ్ల వరకు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు పడుతుంది.

వ్యయ పరిశీలకుల నియామకం

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను పరిశీలించడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక వ్యయపరిశీలకుడిని అధికారులు నియమించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వినియోగించే పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, ప్రింట్, డిజిటల్ మీడియా ప్రకటనలు, వాహనం అద్దె, డ్రైవర్ వేతనం, ఇంధనం, మైకులు, సౌండ్ సిస్టమ్, టెంట్లు, కుర్చీలు, భోజనం, లాడ్జింగ్, బోర్డింగ్, కార్యకర్తలకు ఇచ్చే ఖర్చులు, జెండాలు, టీ, టిఫిన్, కాఫీలు, క్యాప్‌లు, టీ-షర్టులు, బ్యాడ్జీలు, ప్రచార వాహనాల అలంకరణ ఖర్చుల లెక్కలు చూపాలి. వాటి ధరలు ఎన్నికల అధికారులు నిర్ణయించిన మేరకే ఉండాలి.

ఏకగ్రీవ పంచాయతీల్లోనూ

ఎన్నికల నియమావళి అమలు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాణికుముదిని

నల్లగొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్లు, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులతో హైదరాబాద్ నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్టేజ్ -2 జోనల్ అధికారులకు శిక్షణ, సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా అయినా ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉంటుందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్లపై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాల్లో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కొర్రా లక్ష్మి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఏఎస్పీ రమేష్, పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నల్లగొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాత్రి వరకు సాగిన నామినేషన్ల ప్రక్రియ



గుమ్మడవెల్లి నామినేషన్ కేంద్రంలో సూచనలు ఇస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

దేవరకొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో ఈ నెల 17న జరగనున్న సర్పంచ్ మూడో విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు గురువారం కొనసాగింది. డివిజన్‌లో 9 మండలాల్లోని 70 క్లస్టర్లలోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు మెంబర్‌లకు నామినేషన్‌ల ప్రక్రియ రాత్రి వరకు సాగింది. రెండో రోజు మొత్తం 397 మంది సర్పంచ్ స్థానాలకు, 739 మంది వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు. కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. కాగా, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామపంచాయతీలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

నామినేషన్లు పారదర్శకంగా స్వీకరించాలి

కొండమల్లేపల్లి: నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండలంలోని గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తున్నారని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో సందేహాలు వస్తే ఆర్డీవో లేదా ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు ఉన్నారు.

సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

నల్లగొండ రూరల్: గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో వెంకయ్య, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా మేనేజర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసమే ప్రభుత్వం

- 6న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



దేవరకొండలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రజల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దేవరకొండలో ఈనెల 6న నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఏర్పాట్లను గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. హెలీప్యాడ్ నిర్మాణంతోపాటు సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 40వేల మందికిపైగా ప్రజలు సీఎం సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. దేవరకొండ వెనుకబాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తనతోపాటు ఎమ్మెల్యే బాలునాయక్ కృషి చేస్తున్నారన్నారు. చందంపేట మండలం కంభాలపల్లి వంటి గ్రామీణ ప్రాంతాలకు డబుల్‌రోడ్డు వేసి అభివృద్ధి చేస్తానన్నారు. రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసే గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పనులు తిరిగి ప్రారంభించి పూర్తిచేసి దేవరకొండ ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. నక్కలగండి, డిండి ప్రాజెక్టులు పూర్తిచేసి కృష్ణానీటిని నింపుతామని, భూగర్భజలాలు పెంచుతామన్నారు. ఈ ప్రాంతాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కోరుతానన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, ఈనెల 6న నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, జాల నర్సింహారెడ్డి, ఏవిరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, యూనుస్, తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

(ఆంధ్రజ్యోతి, చింతపల్లి): చింతపల్లి సాయిబాబా ఆలయ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ వెళ్తూ చింతపల్లిలో ఆయన కొద్దిసేపు ఆగారు. ఆయనకు ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. సాయినాథుడికి ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఆలయంలో గోశాల ఏర్పాటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడి తగిన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, వూరె కృష్ణయ్య, కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, ముచ్చర్ల యాదగిరి, వందనపు ఆంజనేయులు, తడకమల్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నల్లగొండకు జీవితం అంకితం

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ రూరల్): తన జీవితం నల్లగొండ నియోజకవర్గానికే అంకితమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మండలంలోని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా అవకాశం కల్పించారని, వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతాయని, తానూ ప్రత్యేక నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన రసూల్‌పురం, ఖుదావాన్‌పురం సర్పంచ్‌లను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మనిమద్ది సుమన్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవుళ్లపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



బీజేపీ నేతలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా అడ్డుకుంటున్న టూటౌన్ ఎస్ఐ సైదులు

రామగిరి, డిసెంబరు 4,(ఆంధ్రజ్యోతి): హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ దేవుళ్లను అవమానిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక వర్గానికి మేలు చేసేందుకు హిందూ దేవాలయాల వద్దకు వచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్, పట్టణ అధ్యక్షుడు గడ్డం మహేష్, మాజీ కౌన్సిలర్ కంకణాల నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బిపంగి జగ్జీవన్, కటకం శ్రీధర్, మంగినపల్లి కిషన్, దాసరి కృష్ణ, బిపంగి వినోద్, ఏరుకొండ హరి, చింత శివరామకృష్ణ, నరసింహ, శ్యామ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, దుబ్బాక సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, బీజేపీ కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు వారిని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో మంటలు ఎస్ఐకు అంటుకొని స్వల్పంగా గాయపడ్డారు. ఆయన్ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



ఎంపీడీవో వంశీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కల్పన

మాడ్గులపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): నామినేషన్‌ను తిరస్కరణకు కారణాలను తెలపని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇందుగుల గ్రామానికి చెందిన చింతమల్ల కల్పన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో వంశీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇందుగుల గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశానని, తన నామినేషన్ పరిశీలనలో తిరస్కరణకు గురైందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం తనకు ఓటు హక్కు కల్పించకుండా నామినేషన్‌ను తిరస్కరించారన్నారు. ఇది హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. అధికారులు చొరవ తీసుకొని న్యాయంచేయాలని కోరారు. ఆమె వెంట సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, తదితరులు ఉన్నారు.

వైభవంగా సుదర్శన హోమం



సుదర్శన హోమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. పౌర్ణమి తిథిని పురస్కరించుకుని ప్రతినెలా సుదర్శన హోమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకుడు కారంపూడి వేణాచార్యుల యాజ్ఞీకంలో నిర్వహించిన హోమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పసునూరి దయాకర్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, సామ కొండల్‌రెడ్డి, బండారు రమేశ్, ఇదుకుళ్ల బిక్షమయ్య, అమరవాది రాములు పాల్గొన్నారు. మండలంలోని గోపలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం స్వామి మాస కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

సంగ్రామం

మూడు దశాబ్దాలు కాంచనపల్లి కుటుంబ సభ్యులే..
- సర్వారం సర్పంచ్‌లుగా తొలుత తనయుడు, ఆపై తల్లి
- 15 ఏళ్ల చొప్పున ఇద్దరి పాలన

6

ఓటు వేయాలంటే మూడు కిలోమీటర్లు నడక..

6

పల్లెపోరు.. కళతప్పిన పట్టణ వ్యాపారం
- పట్టణాలకు తగ్గిన గ్రామస్థుల రాక
- గిరాకీలు తగ్గి వ్యాపారాలు డీలా
- పట్టణాల్లో వ్యాపారంపై ఎన్నికల ప్రభావం

7

అత్తా కోడళ్ల పోటీ


6

పల్లెపోరుకు పోటెత్తిన...
ఆశావహులు

- సర్పంచ్, వార్డు స్థానాలకు భారీసంఖ్యలో నామినేషన్లు
- మొదలైన బుజ్జగింపుల పర్వం

మిర్యాలగూడ అర్బన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో ఆశావహులు ఉన్నారు. సర్పంచ్, వార్డు స్థానాలకు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పల్లెపోరు రసవత్తరంగా మారుతోంది. ప్రధానంగా సర్పంచ్ స్థానంపై చోటా, మోటా నేతలతో పాటు బడా నాయకులు సైతం రంగప్రవేశం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే మద్దతుదారులను కూడగట్టుకునేందుకు ఎవరికి వారుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యక్తిగత ప్రచారం మొదలుపెట్టి పల్లె రాజకీయాలను హీటెక్కిస్తున్నారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీతత్వం అధికంగా కనిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు కేటాయించిన స్థానాల్లో ఎన్నికల పంచాయితీ రంజుగా మారుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలో ఆశావహులు పోటీపడుతున్న నేపథ్యంలో గెలుపు గుర్రాలను బరిలోకి దింపేందుకు రాజకీయ పార్టీల నేతలు తర్జనభర్జన పడుతున్నారు.

గ్రామాల్లో ఎవరికెంత ప్రజాదరణ ఉందో గుర్తించేందుకు తమ రాజకీయ విశ్లేషకులను రంగప్రవేశం చేయించి నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఈ నెల 6వ తేదీన విత్‌డ్రాలు కొనసాగనున్న నేపథ్యంలో వడపోతమొదలుపెట్టారు. బలమైన అభ్యర్థిని బరిలో ఉంచేందుకు గ్రామస్థాయి నేతలతో సమాలోచనలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీలో ఆశావహులు అధికంగా నామినేషన్లు దాఖలు చేయగా వారిలో ఒకరి పేరును ఖరారు చేసేందుకు వీలుగా సంప్రదింపులు చేస్తున్నారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కొందరికి నామినేటెడ్ పదవులు అప్పగిస్తామంటూ ఎమ్మెల్యేలు సర్దిచెబుతున్నారు. మరికొందరికి రాబోయే పరిషత్ ఎన్నికల్లో ప్రాధాన్యమిస్తామని బుజ్జగిస్తున్నారు. ఇదే క్రమంలో కొందరు ఆశావహులు బరిలోంచి తప్పుకోబోమంటూ భీష్మిస్తుండగా, ఆయా స్థానాల్లో రెబల్ బెడద తప్పకపోవచ్చంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జనరల్ స్థానాల్లో పోటీ తత్వం ఓ కొలిక్కి వస్తుండగా రిజర్వేషన్ స్థానాల్లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో మొదలైన ప్రచారపర్వం శనివారం రాత్రి నుంచి ఊపందుకోబోతోంది. వారం రోజుల పాటు పల్లెలో ఎన్నికల కోలాహలం పెరిగి మద్యం పంపిణీ, ఫలావు విందులతో పండుగ వాతావారణం తలపించేలా మారబోతోంది.



రసవత్తరంగా పంచాయతీ పోరు..

- నామినేషన్ల ఉపసంహారణకు గడువు రేపు
- ఒక్కో గ్రామంలో 10 మంది పోటీ

నిడమనూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న గ్రామ పంచాయతీల ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణకు శనివారం చివరి రోజు కావడంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. మండలంలోని 29 సర్పంచ్ పదవులు, 256 వార్డు సభ్యుల పదవుల కోసం భారీగా నామినేషన్లు వేశారు. సర్పంచ్ పదవుల కోసం 234, వార్డు సభ్యుల కోసం 600 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఒక్కొక్క పంచాయతీలో సర్పంచ్ స్థానానికి 5 నుంచి 15 మంది వరకు నామినేషన్లు వేశారు. వార్డు సభ్యులకు సైతం అధిక ఎత్తున నామినేసన్లు వేశారు. ఒకే పార్టీ నుంచి కూడా అనేక మంది నామినేషన్లు వేయడంతో ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అనే విధంగా పోటీ ఉంది. గుంటిపల్లి గ్రామంలో సర్పంచ్ స్థానానికి 10కి పైగా నామినేషన్లు దాఖలవడం గమనార్హం. ఇండ్లకోటయ్యగూడెం, మార్లగడ్డక్యాంపు వంటి గ్రామాల్లో వార్డులు ఏకగ్రీవమైనప్పటికీ సర్పంచ్ పదవికి మాత్రం అనేక మంది నామినేషన్లు వేశారు. టికెట్ ఆశించిన అనేక మంది పోటీలో ఉన్నారు. దీంతో పలువురు అభ్యర్థులను ఉపసంహరింప చేసేందుకు బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. రెబెల్స్‌గా నామినేషన్లు వేసిన అభ్యర్థులను పోటీ నుంచి తపుప్పకోవాలని సూచిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు ఉపసంహరించుకుంటే ముందు జరగనున్న ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. రకరకాలుగా ప్రలోభాలకు గురి చేస్తూ బరి నుంచి తప్పుకోవాలని సూచిస్తున్నారు. పోటీ నుంచి తప్పుకుంటే వ్యక్తిగతంగా కూడా లాభం చేసేందుకు ఆశ చూపుతున్నారు. కానీ కొన్ని గ్రామాల్లో రెబెల్స్ తప్పుకురేందుకు ససేమిరా అంటున్నారు. జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి చెప్పినా కొందరు వినే పరిస్థితుల్లో లేరు.

బరిలో ఉంటామని ఖరాఖండీగా తేల్చి చెబుతున్నారు. అదేవిధంగా పలు గ్రామాలను ఏకగ్రీవం చేసేందుకు కూడా నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తే వచ్చే ప్రోత్సాహకాల గురించి ప్రజలకు వివరిస్తూ పలు గ్రామాలను ఏకగ్రీవం చేసే దిశగా గ్రామాల్లో చర్చలు సాగుతున్నాయి. కొన్ని కీలక గ్రామాల్లో పదవి ఏకగ్రీవం చేస్తే రూ.25 లక్షలు ఇచ్చేందుకు కూడా కొందరు నాయకులు ముందుకు వస్తున్నారు. పంచాయతీ భవనాలకు స్థలాలు ఇస్తామని కొందరు హామీ ఇస్తున్నారు. బరిలో ఉంటున్న అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రజలను ఓట్లు అడిగేందుకు పోటీ పడుతున్నారు. పంచాయతీ ఎన్నికలను ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందున ఎక్కువ పంచాయతీలను గెలిచేందుకు వ్యూహప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో స్థానిక నాయకుల ప్రభావం ఉంటున్నందున ఇరుపార్టీలు పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అనేక గ్రామాల్లో నువ్వా నేనా అనే విధంగా పోటీ ఉత్కంఠగా మారింది.

73 క్వింటాళ్ల కందులు
బహిరంగ వేలం

డిండి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): డిండి మండల కేంద్రంలోని విత్తనోత్పత్తి క్షేత్రంలో 2024-25 సీజన్‌లో ఉత్పత్తి చేసిన 73 క్వింటాళ్ల కందులను ఈ నెల 9న బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకుడు వాసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలోని కోల్డ్ స్టోరేజీలో కందులను భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. డిండి విత్తనోత్పత్తి క్షేత్రంలో ఈ నెల 9న ఉదయం 11గంటలకు నిర్వహించే వేలంపాటలో పాల్గొనేవారు రూ.10వేలు ధరావత్ చెల్లించాలని ఆయన తెలిపారు.

నామినేషన్ పత్రాన్ని అంగీకరించాలి

మిర్యాలగూడ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రిటర్నింగ్ అధికారి నిర్లక్ష్యంతో తిరస్కరించబడిన తన నామినేషన్ పత్రాన్ని అంగీకరించాలని మొగుళ్ల రవి కోరారు. గురువారం ఈ మేరకు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం ధర్మాపురం గ్రామపంచాయతీ 7వ వార్డుకు చెందిన తాను సర్పంచ్ స్థానానికి క్లస్టర్‌లో నామినేషన్ దాఖలు చేయగా ప్రతిపాదిత అభ్యర్థి మర్రి రవి సంతకం వద్ద మొగుళ్ల అని తప్పుగా పడింది. ఈ విషయమై స్థానిక ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురాగా ఆర్వో భవాని స్వయంగా ఇంటిపేరును సరిదిద్ది సాక్షి సంతకాల లేకున్నా అవసరం లేదని చెప్పి పత్రాలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు తన పేరును జాబితాలో లేకుండా చేశారని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారించి తన నామినేషన్ అంగీకరించేలా చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు.

మాజీ సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం

చింతపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆర్య వైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు వూరె లక్ష్మణ్ అన్నారు. గురువారం 4వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని వెంకటేశ్వర నగర్(మాల్)లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వాన శ్రీనివాస్, వూరె బాల్ రాజ్, సురేష్, బండారు సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందిస్తాం

శ్రీదేవి, మండల వైద్యాధికారి, చింతపల్లి



ఇంటర్వ్యూ Interview

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఆరోగ్య వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మండల వైద్యాధికారి శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు అంశాలను వివరించారు.

(చింతపల్లి, ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: చలితీవ్రత పెరిగిపోవడంతో పాటు పరిసరాల్లో శుభ్రత లేకపోవడంతో వ్యాధులకే గురవుతున్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

వైద్యాధికారి: చలికాలంలో ఎక్కువగా జలుబు, జ్వరం దగ్గు వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. రక్తప్రసరణ జరగక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ సక్రమంగా జరిగేందుకు నిత్యం వాకింగ్, రన్నింగ్ అలవాటు చేసుకోవాలి. ఉదయం పూట వేడి నీరు తాగాలి. సీజనల్ పండ్లను అధిక మొత్తంలో తింటే రోగాలబారిన పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చు.

ఆంధ్రజ్యోతి: సీజనల్ వ్యాధులకు బారిన పడితే ఎలాంటి చికిత్స తీసుకోవాలి ?

వైద్యాధికారి: చలికాలంలో పిల్లలు, వృద్ధులు న్యూమోనియా బారిన పడతారు. దీనికి దూరంగా ఉండాలంటే చల్లని వాతావరణంలో ఎక్కువ సేపు ఉండకూడదు. ఈ వ్యాధి బారిన పడకుండా టీకా వేయించుకోవాలి. వృద్ధులు ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఆంధ్రజ్యోతి: రోగనిరోధక శక్తి తగ్గడం కారణంగా కొంతమంది నిరసనగా మారి స్వంత వైద్యం చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

వైద్యాధికారి: రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి సి-విటమిన్ ఎక్కువగా ఉండే పండ్లను తినాలి. పండ్ల రసాలు అధిక మొత్తంలో తాగాలి. మంచినీరు తగినంతగా తీసుకోవాలి. వేడిగా ఉండే తాజా ఆహార పదార్థాలనే భుజించాలి.

ఆంధ్రజ్యోతి: పల్లె దవాఖానాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు?

వైద్యాధికారి: గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యకరంగా ఉండేందుకు పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సుల కొరత వల్ల సిబ్బంది సమయానికి చేరుకోలేక పోతున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో వైద్యసేవలు అందించటానికి తగిన కృషి చేస్తున్నాం.

వ్యూహాలు.. దావత్‌లు

- రెబల్స్‌తో అభ్యర్థులకు తిప్పలు
- రసవత్తరంగా పంచాయతీ ఎన్నికలు
- మొదలైన ఎన్నికల వేడి

కొండమల్లేపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పోటీ అనివార్యమైన చోట ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులను ఏ విధంగా చిత్తు చేయాలో వ్యూహాలు రచిస్తున్నారు. నామినేషన్ కంటే ముందే ఇంటింటికి ప్రచారం చేస్తూ సాయంత్రం ఫంక్షన్‌హాల్‌లో ఫాంహౌస్‌లలో, పుట్టిన రోజులు, పెళ్లి రోజుల పేరుతో దావత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి నుంచే ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ తమ వైపునకు తిప్పుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు.



రెబల్ అభ్యర్థులతో తంటాలు

సర్పంచ్ పదవుల కోసం అధికార కాంగ్రెస్‌లో పోటీ నెలకొంది. ఒక్కొక్క గ్రామంలో ఆ పార్టీకి చెందిన ఇద్దరు, నలుగురు బరిలో దిగుతుండటం ముఖ్య నాయకులకు తలనొప్పిగా మారింది. తిరుగుబాటు అభ్యర్థులు బరిలో ఉంటే గ్రామంలో పార్టీ ఓటు బ్యాంకు చీలిపోయి ప్రత్యర్థి పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఎలాగైనా రెబల్ అభ్యర్థులు లేకుండా చేసుకునేందుకు తంటాలు పడుతున్నారు. పార్టీకి చెందిన ఒక్కరే నామినేషన్ వేసేలా చూసుకుంటున్నారు. మీ బాధ్యతలను కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు తీసుకున్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ లీడర్లు అంతా కూర్చొని మాట్లాడుకొని ఓ నిర్ణయానికి రావాలని సూచిస్తున్నారు. ఈ మేరకు వాట్సాప్ గ్రూపులలో మెసేజ్‌లు పెట్టి సమన్వయం చేసే పనులు చేస్తుండటం పలువురికి పరిపాటిగా మారింది.

బీఆర్ఎస్ ముఖ్య నేతల సమన్వయం

కాంగ్రెస్‌తో పోల్చితే బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థుల తలనొప్పి కాస్త తక్కువగానే ఉంది. ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గులాబీ పార్టీ బలమైన అభ్యర్థి బరిలో దించడానికి నానా ప్రయత్నాలు చేస్తుంది. గ్రామంలో పట్టున్న, ఆర్థికంగా బలంగా ఉన్న వారిని బరిలోకి దించడానికి ప్రయతిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులకు దీటుగా అభ్యర్థులను బరిలో దించడానికి నానాతంటాలు పడుతున్నారు. ఈ విషయంలో మండల స్థాయి నాయకులతో పాటు అవసరమైన చోట గులాబీ క్యాడర్‌తో చర్చిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గులాబీ ఓటు బ్యాంకు చీలి పోకుండా జాగ్రత్త వహిస్తున్నారు.

'కమలం'లో యువత ఉత్సాహం

బీజేపీ గ్రామాల్లో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తుంది. గ్రామాల్లో యువత కమలం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు దీటుగా తమ పార్టీ నాయకులను సర్పంచ్ పదవికి పోటీలో నిలుపుతుంది. మండల నాయకులు గ్రామ స్థాయిలో నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు. మొత్తం మీద రాజకీయ పార్టీల గుర్తులకతీతంగా జరిగే ఎన్నికలకు ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అభ్యర్థులను గెలపించుకునేందుకు సర్వశక్తులు వడ్డుతున్నాయి.

రెండోరోజు నామినేషన్ల జోరు



గుర్రంపోడు: కొప్పోలులో నామినేషన్‌ల ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

చింతపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో రెండో రోజు గురువారం నామినేషన్ల జోరు కొనసాగింది. అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్లు వేశారు. చింతపల్లి మండలంలో మొత్తం 36 గ్రామపంచాయతీల్లో 294 వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ కొనసాగించారు. 46మంది సర్పంచ్ అభ్యర్థులు, వార్డులకు 88మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో సుజాత తెలిపారు.

గుర్రంపోడు: గుర్రంపోడు మండలంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. సర్పంచులకు 40 మంది, వార్డు సభ్యులకు 98 మంది నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో మహేష్ తెలిపారు. మండలంలోని కొప్పోలులో నామినేషన్ల ప్రక్రియను తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేష్ పరిశీలించారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలంలో 9 క్లస్టర్లకు గాను 27 సర్పంచ్ స్థానాలకు 41 నామినేస్లు, 216వ వార్డుల స్థానాలకుగాను 92 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

పెద్దఅడిశర్లపల్లి: పీఏపల్లి మండలంలో 41 మంది సర్పంచులకు, 76 వార్డులకు నామినేషన్లు దాఖలయ్యాయి. అదే విధంగా గుడిపల్లి మండలంలో 20మంది సర్పంచ్‌లకు, 37 వార్డులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి, అండాలు తెలిపారు. ఈ నెల 5వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని అధికారులు తెలిపారు.

నేరేడుగొమ్ము: నేరేడుగొమ్ము మండలంలో 25 మంది సర్పంచులకు, 22వార్డులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీవో జాన్ అబ్రహం తెలిపారు.

ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీపైనే విశ్వాసం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు విశ్వాసంతో ఉన్నట్లు ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెం గ్రామంలో గురువారం అనుముల మండలం కాశివారిగూడెంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకుడు షేక్ కరీం ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో పాటు అన్ని వార్డులు బీఆర్ఎస్ నాయకులే దక్కించుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కరీంతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం గ్రామాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, నాయకులు చిట్యాల సాయి, సత్యం, సీహెచ్.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్తజయంతి వేడుకలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు దత్తజయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కృతికా నక్షత్రం, దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌పేట సాయి ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన దత్తాత్రేయ వ్రతానికి పట్టణ, పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ వెంకటేశ్వర్లు, గౌరు దయాకర్, ఎన్. పాపారావు, కీర్తి అశోక్, మిట్టపల్లి విజయభాస్కర్, సాంబశివరావు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : తహసీల్దార్

గుర్రంపోడు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కొప్పోలు అంగన్‌వాడీ సెంటర్ 2ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

ఢీ అంటే ఢీ

(5వ పేజీ తరువాయి)

మద్దతుగా నిలిచింది. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి పోటీచేస్తుండగా, 18 పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే పోటాపోటీగా తలపడుతున్న పరిస్థితి నెలకొంది. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా పలు గ్రామాల్లో ముగ్గురు, నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో శనివారం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో పార్టీ మద్దతు ఇవ్వలేకపోతున్న అభ్యర్థులను బరి నుంచి ఉపసంహరించేలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు బుజ్జగింపులు, ఇతర పదవులిస్తామనే హామీలు ఇస్తూ చర్చలు నిర్వహిస్తున్నారు. ఆదివారానికి ఈ రెండు నియోజకవర్గాల్లో పోటీపరిస్థితిపై స్పష్టత రానుంది.

అసంపూర్తి నిర్మాణంతో అవస్థలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఇదీ తెరాటిగూడెం, మొసంగి రోడ్డు దుస్థితి

గుర్రంపోడు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గుర్రంపోడు మం డలం తెరాటిగూడెం, మొసంగి స్టేజీ గ్రామాలను కలిపే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం మాత్రం అసంపూర్తిగా మిగిలిపోయింది. దీంతో వర్షాకాలంలో ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. లోతుగా నిలిచిన నీటిలో గ్రామస్థులు ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డు సరిగా లేకపోవడం వల్ల తెరాటిగూడెం గ్రామస్థులు వ్యవసాయ పొలాల వద్దకు, మొసంగి స్టేజీ వద్దకు వెళ్లడానికి ఆరు కిలోమీటర్లు అదనపు దూరం వెళ్లాల్సి వస్తోంది. అంతేకాకుండా హాలియాకు వెళ్లాలంటే ఈ మార్గం నుంచే ప్రయాణించాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టి 15 సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. ప్రతీ ఎన్నికల సమయంలో నాయకులు బ్రిడ్జి నిర్మాణంపై హామీలు ఇస్తున్నారు, కానీ ఆ తర్వాత విషయాన్ని విస్మరిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

గతంలో కాంట్రాక్టర్ పనులను మధ్యలో పని నిలిపివేశాడు. మళ్లీ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరుకాగానే పనులు పునఃప్రారంభించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతాం.

\- శ్రీనివాసరావు, పీఆర్ఏఈ



తెరాటిగూడెం - మొసంగి గ్రామాల మధ్య అసంపూర్తిగా ఉన్న రోడ్డు

అసంపూర్తిగా మిగిలిన 500 మీటర్ల రోడ్డు

మొసంగి స్టేజీ - తెరాటిగూడెం మధ్యలో ఉన్న బ్రిడ్జి ఇరువైపులా కలిపి సుమారు 500 మీటర్ల రోడ్డును ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో తారురోడ్డు నిర్మించిన సమయంలో ఈ మధ్య ప్రాంతంలో చవుడునేల, వంపు ఉండటం వల్ల సిమెంట్ రోడ్డు నిర్మిస్తామని చెప్పి ఆ పనిని వదిలేశారు. బ్రిడ్జి నిర్మాణానికి పునాదులు తవ్విన కాంట్రాక్టర్ నిధులు సరిపోవడం లేదని చెప్పి పనులు నిలిపివేశాడు. అంతేకాకుండా నిర్మాణానికి తెచ్చిన పైపులను కూడా వెనక్కి తీసుకువెళ్లాడు. అసంపూర్తి నిర్మాణం జరగడం వల్ల రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ఎస్ఐ రాంమూర్తి

చింతపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ ఉన్నందున్న ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదని చింతపల్లి ఎస్ఐ రాంమూర్తి అన్నారు. చింతపల్లి మండలంలోని ఘడియగౌరారంలో గురువారం ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. సమస్యాత్మకమైన గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

నేడు పలు గ్రామాలకు
విద్యుత్ సరఫరా నిలిపివేత

దామరచర్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో కొత్త పీటీఆర్ లోడ్ బ్యాలెన్సింగ్‌లో భాగంగా లైన్ షిఫ్టింగ్ వర్క్ జరుగుతున్నందున శుక్రవారం దామరచర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని బొత్తలపాలెం, వాచ్యాతండా గ్రామపంచాయతీ ఫీడర్ల ప్రాంతాలకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ ఏఈ అబ్దుల్లా హబీబ్ శుక్రవారం తెలిపారు. కావున గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

వేములపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి తిరుపతమ్మ, శెట్టిపాలెం గ్రామానికి చెందిన అవిరెండ్ల వెంకటేష్‌లు గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆమనగల్లు గ్రామానికి చెందిన కోల లింగమ్మ బుధవారం మృతి చెందగా ఆమె కుటుంబసభ్యులను సైతం ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుదాకర్‌రెడ్డి, పెదపంగ సైదులు, దైద జాన్సన్, వినేష్, సైదులు, వీరస్వామి, నాగరాజు, రాము, శ్రీధర్, శేఖర్, పకీరయ్య, చంటి, పాపయ్య, చంద్రయ్య, శ్రీను, వినోద్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.